بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి 4
సంచిక 48
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

28 నవంబర్ 2019, 30 రబీఉల్ అవ్వల్ 1441, హి.ఖ, 28 నబువ్వత్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَئِنۡ قُتِلۡتُمۡ فِیۡ سَبِیۡلِ اللّٰہِ اَوۡ مُتُّمۡ لَمَغۡفِرَۃٌ مِّنَ اللّٰہِ وَرَحۡمَۃٌ خَیۡرٌ مِّمَّا یَجۡمَعُوۡنَ ○ وَلَئِنۡ مُّتُّمۡ اَوۡ قُتِلۡتُمۡ لَاِالَی اللّٰہِ تُحۡشَرُوۡنَ ○ (آل عمران:159،158)

అల్లాహ్ ఆశయము కొరకు మీరు వివాహితులైనను, మరణించినను నిశ్చయముగా అల్లాహ్ క్షమాబిక్ష, అనుగ్రహము, వారు కూడ బెట్టుదాని కంటే చాలా ఉత్తమము. మీరు మృతులైనను, నిహతులైనను, నిశ్చయముగా అల్లాహ్ సన్నిధిలోనే ప్రోగు చేయబడుదురు. (ఆలే ఇమ్రాన్: 158-159)

**చింతనలు, ఆలోచనల నుండి అల్లాహ్ తాలా కాకుండా మరెవరు కూడ మోక్షమును ప్రసాధించలేరు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. అన్నిటి కంటే ముందు నేను నా మిత్రులందరిని అన్ని రకాల సమస్యలు, చింతనల నుండి కాపాడమని దుఆ చేస్తుంటాను.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

కావున దేవుని ఈ వాగ్దానంను స్వచ్ఛతతో గౌరవించు వారు, నేను తెల్పు విషయాలను కథలు, గాథలుగా భావించనివారు మనస్ఫూర్తిగా ఆలకించి గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నాతో సాధారణ అనుబంధమును గాకుండా ఒక పట్టిష్టమైన అనుబంధమును ప్రకటించుకొను వారికి అది కూడ కేవలం నా వ్యక్తిత్వంను ప్రభావితం చేయడమే కాకుండా ప్రపంచానికే సత్యసన్మార్గాల స్ఫూర్తిని తీసుకవచ్చిన ఆ మహోద్భుతుడైన సంపూర్ణ మానవుని సన్నిదికి కూడ నన్ను చేర్చిన ఉనికిని ప్రభావితం చేయునట్టి అనుబంధమును కల్గియున్నట్టి వారి నుద్దేశించి నేను మరల తెల్పునదేమనగా, ఒకవేళ మీరు చూపించే అనుబంధపు ప్రభావం కేవలం నాతోనే ముడియున్నచో ఎలాంటి సమస్య, చింతన ఉండేది కాదు, వారిని గూర్చి అంతగా పట్టించుకోవలసిన అవసరం ఉండేది కాదు. కాని నా వరకే పరిమితం కావడం లేదు. వీరి అనుబంధపు ప్రభావం మన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు స్వయముగా అల్లాహ్ తాలా వంటి గొప్ప ఉనికిని కూడ ప్రభావితం చేయును. కావున ఇలాంటి పరిస్థితులలో, ఇలాంటి సమయంలో మీరు పూర్తి శ్రద్ధతో వినండి. అదేమనగా ఒకవేళ ఆ శుభవార్తను పొందువారిలో మీరు చేరాలని భావించినను, అందుకు అనుగుణముగా మారాలని భావించినను, ఇంత గొప్ప విజయాన్ని సాధించాలనే (ప్రళయ దినము వరకు వ్యతిరేకులపై ఆధిక్యత సాధించడం) నిజమైన తపన మీలోఉన్నచో నేను పదే పదే తెల్పుచున్నాను మీరు లవ్వామా (పాశ్చత్తాప మనస్సు) స్థితిని దాటివేస్తూ ముత్మయిన్న (సంతృప్తిభరిత మనస్సు) అనే ఉన్నత శిఖరాన్ని చేరనంత వరకు మీరు ఆ విజయాన్ని సాధించలేరు.

ఇంతకు మించి నేను ఒక్క మాట కూడ మాట్లాడను. అల్లాహ్ తాలా నుండి అవతరింపబడిన వ్యక్తి సాన్నిహిత్యంలో మీరు ముడిపడి యున్నారు. కావున అతని మాటలను హృదయపు చెవుల ద్వారా ఆలకించుము. ఆపై అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు ఎల్లవేళల ప్రయత్నించుము. ఎందుకనగా విశ్వాసించిన తరువాత తిరస్కరించి దుర్గంధంలో పడి శాశ్వత దైవాగ్రహానికి గురైన వారి జాబితాలో మీరు పడకుండా ఉందురు గాకా!.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 87-89, ప్రచురణ 2018, ఖాదియాన్).

### మిత్రుల కొరకు సానుభూతి, చింతన:-

వాస్తవమేమనగా, మా మిత్రులతో మాకు ఉన్న అనుబంధము మా అవయవాల వంటిది. ఒక చిన్న అవయవము ఉదా॥ వ్రేలుకు బాధ కల్గినచో శరీరమంతయు నొప్పిగా, అలసటగా ఉండడంను మనం ప్రతిరోజు గమణిస్తూనే ఉంటాము. కావున నేను కూడ నా మిత్రులందరు సుఖముగా, సౌక్యముగా ఉండాలని అన్ని వేళల, అన్ని స్థితులలో ఆశిస్తుంటాను, ప్రయత్నిస్తుంటాను. ఈ విషయము అల్లాహ్‌కు బాగుగ తెలుసు. ఈ సానుభూతి, చింతన కల్పితమైనది కాదు. ఏ విధముగానైతే ఒక తల్లి తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తను ఆ పిల్లలందరికి సుఖశాంతులను అందించడానికి చింతనలో నిమగ్నమై పోతుందో అదే విధముగా నేను కూడ నా హృదయంలో నా మిత్రుల కొరకు దైవాదేశంతో చింతనను, సానుభూతిని కల్గియున్నాను. ఈ సానుభూతి ఎంత అవేధన భరితముగా ఉంటుందనగా, నా మిత్రులలో ఎవరికైన ఏదేని సమస్య వచ్చినట్లుగాని, లేదా అనారోగ్యముగా ఉన్నారని గాని ఉత్తరము వచ్చినచో నా మనస్సు వెంటనే ఆందోళనకు, అస్వస్థతకు గురి అవుతుంది. చాలా బాధ కల్గుతుంది. క్రమముగా ఇలాంటి ఉత్తరాల సంఖ్య పెరిగినప్పుడు నాలో అందోళన కూడ అదే క్రమములో పెరుగుతుంది. ఎప్పుడు ఏదో ఒక బాధ, ఆందోళన గూర్చిన ఆలోచనలు నాకు ఉంటూనే ఉంటాయి. ఎందుకనగా ఇంత అధిక సంఖ్యను కల్గి ఉన్నటువంటి ఈ జమాఅత్‌లో ఏదో ఒకచోట ఎవరో ఒకరు ఏదో ఒక విధమైన సమస్యతో సతమత మవుతూనే ఉంటారు. వాటిని గూర్చి సమాచారం అందగానే నా మనస్సులో చింతన, ఆవేదన కలుగుతాయి. రోజు ఎంత సమయం ఇలా చింతన, ఆవేదనలో గడుస్తుందో నేను ఖచ్చితముగా చెప్పలెని స్థితి. ఇలాంటి చింతనలు, ఆలోచనల నుండి అల్లాహ్ తాలా కాకుండా మరెవరు కూడ మోక్షమును ప్రసాధించలేరు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. అన్నిటి కంటే ముందు నేను నా మిత్రులందరిని అన్ని రకాల సమస్యలు, చింతనల నుండి కాపాడమని దుఆ చేస్తుంటాను. ఎందుకనగా వారి బాధలు, ఆవేదనలే నన్ను బాధిస్తుంటాయి. ఒకవేళ ఎవరికైన ఏదైన కష్టముగాని, నష్టముగాని వచ్చినచో వాటి నుండి ఓ అల్లాహ్! నీవే మోక్షంను కల్పించమని అందరి కోసం ఒకేసారి దుఆ చేస్తుంటాను. అల్లాహ్ తాలాతో దుఆ చేయుటకు పూర్తిగా ప్రయత్నిస్తుంటాను. దుఆ స్వీకరింపబడుతుందని చాలా పెద్ద నమ్మకం కూడ ఉంటుంది.

## 126వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 126వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు తమ అనేక ఖుత్బాలలో, ఉపన్యాసములలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన పలు గుణపాఠము గల విషయములు, కథలను ప్రస్తావించినారు. వివిధ సమయములలో వీటిని నేను ప్రస్తావించినాను, నేడు కూడ కొన్నిటిని ప్రస్తావింతును.

అల్లాహ్ తఆలా తన వైపు నుండి ఒకరిని నియమించినప్పుడు లేదా సందేశహరులను పంపినప్పుడు వారికి సహకరించును, సహాయ మందించుననే ఆంశంను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక జుమా ప్రసంగంలో ప్రస్తావించినారు. సత్యమును బహిర్గత పరచుటకు, ప్రపంచములోని అధిక జనాభాను వారి నేరముల వలన శిక్షించదలచినచో శిక్షించుటకు సంశయించడు. వారిని తప్పక శిక్షించును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయంపై తెలిపిన ఒక కథను ప్రస్తావించుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. బాల్యములో మాకు కథలు వినాలనే ఉత్సాహము అధికముగా ఉండేది. మేము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కోరగా గుణపాఠము కలిగింపజేసే కథలు మాకు వినిపించేవారు. ( ఈ ఆంశంను తెలుపుచు మరల వారు (ర.అ) ఇట్లనిరి) అలా వారు (అ.స) వినిపించిన కథలలో ఒకకథ నేటికి నాకు గుర్తున్నది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వినిపించిన ఆ కథ ఇలా కలదు. హ్రజత్ నూహ్ అలైహిస్సలాం గారి కాలంలో ప్రజలు చాలా చెడిపోయినందున, పాపములు అధికముగా చేసినందున తూఫాన్ వచ్చినది. ఆ కథ ప్రకారం ఒక పర్వతపు శిఖరంపై ఒక వృక్షము ఉండెను, ఆ వృక్షపు గూటిలో ఒక పక్షిపిల్ల గలదు. ఆ పక్షిపిల్ల తల్లి ఎక్కడికో వెళ్ళితిరిగి రాలేకపోయనది. బహుశా అది మరణించినదో. లేదా మరేదైన కారణంతో రాలేకపోయెను. కొన్ని రోజులు గడిచిన పిమ్మట ఆ పక్షిపిల్లకు దాహం వేసెను. దాహం వలన అది తల్లడిల్లి పోయినది. చివరికి ఆ దప్పికను తట్టుకోలేక తన నోటిని తెరువసాగెను. ఆ పక్షిపిల్ల బాధను చూసిన దేవుడు వెంటనే తన దూతలతో మీరు ఆ పర్వతపు శిఖరంపై గల వృక్షముపు గూటిలోని ఆ పక్షిపిల్లకు నీరు అందునంత ఎత్తుకు చేరు విధముగా భూమిపై వర్షమును కురిపించుమని ఆదేశించెను. ఆ ఆదేశమును విన్న దైవదూతలు ఓ అల్లాహ్! అచటి వరకు నీరు చేరునంతగా వర్షింప జేసినచో ప్రపంచమంతయు మునిగిపోవునని వేడుకొనిరి. అందుకు అల్లాహ్ తాలా మరేమి పర్వాలేదు, నాదృష్ఠిలో ప్రపంచీకులకు ఈ పక్షిపిల్లకు ఉన్నంత ప్రాధాన్యత కూడ లేదని తెలిపెను.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 17, పుట 678-679)

వాస్తవానికి ఇదొక కథ. కాని సత్యము, సన్మార్గముపై లేని ప్రపంచమంతయు కలిసి కూడ అల్లాహ్ తఆలా దృష్టిలో ఆ పక్షిపిల్లకు గల విలువకు సమానము కాదనే గుణపాఠము ఇందులో గలదు.

సత్యముపై నిలువవలెనని మనము ఈ కథతో గుణపాఠము నేర్చుకొందుము. ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చెదము, తమలోని దుష్టత్వములను దూరము చేసుకొందుము, సత్కార్యములను కొనసాగించెదమని మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినందున మనలను మనము పరిశీలించు కోవలయును. కాని కాలము గడుచుచున్న కొద్ది తమ స్థితిలో ప్రగతి బదులు క్షీణత వచ్చుచున్నచో, మన స్థితి దిగజారుచున్నచో మనము మన ఉద్ధేశముతో దూరము పోవుచు న్నాము. అప్పుడు అల్లాహ్ తఆలా కూడ మనలను పట్టించుకోడు.

ప్రపంచ పరిస్థితులు నానాటికి ఏవిధముగా మారుచున్నవో మనకు తెలియనిది కాదు. అనేక దేశాలలో ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాలు పరస్పరం హక్కులను చెల్లించుకోవడం లేదు. అల్లకల్లోల స్థితులు గలవు. ఈ అల్లకల్లోల స్థితులు బహిర్గతం కాని దేశాలలో లేదా చాలా భయానక స్థితిలేని ప్రాంతాలలో కూడ ప్రజలు అల్లాహ్ నుండి దూరమైపోవుచు, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా అతనిని దూషించుచు, చెడుగా మాట్లాడుచు, అతనిని హేళన చేయుటకు ప్రయత్నించుచున్నారు. అచటి మురికి కూపంలో ఎంతగా మునిగిపోయారనగా, వ్యక్తిత్వంకు భిన్నమైన పనులకు కూడ చట్ట బద్దత కల్పించుతు వాటిని ఆచరింప జేయుచున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో చెడు పనులు చేయనివారే చట్టం దృష్ఠిలో దోషులు. ఈ భూకంపములు, తూఫాన్, అల్లర్లు, విపరీత వర్షములకు కారణము పాపములు అధికమగుటయే. ఇది కేవలం అల్లాహ్ తఆలా జారీ చేయుచున్న హెచ్చరిక మాత్రమే. అల్లాహ్ తఆలా హెచ్చరించు చున్నాడు. ప్రపంచమును చైతన్యపరచుట, తమను సంస్కరించుకొననిచో అల్లాహ్ తఆలా ప్రపంచములో ఘోర విపత్తును సృష్టించవచ్చునని తెలుపుట అహ్మదీయుల ప్రాధిమిక బాధ్యత. అల్లాహ్ తాలా ప్రపంచీకులకు తెలివిని ప్రసాధించుగాక!

నేడు మనము చూచుచున్న విషయాలలో ప్రధానమైన ఆంశం, ఎల్లప్పుడు చర్చకు వచ్చు విషయం ఏమనగా ప్రపంచములో తమ హక్కులను పొందుటకు మాత్రమే మాట్లాడుదురు. దానితో ఇతరులకు ఎంత నష్టము కలుగునో చూడరు. ఒక స్వచ్ఛమైన ముస్లిం ఇట్టి విషయంలో ఏవిధముగా నడుచుకొనవలయునో మార్గదర్శనంను సూచించు ఒక అద్బుత ఉదాహారణను మీముందు ప్రస్థావించెదను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించిరి: ఒక అనుచరుడు తన గుర్రమును మరోక అనుచరునికి విక్రయించుటకు తీసుకవచ్చెను. దాని వెల సుమారు రెండు వందలని తెలిపెను. అందుకు రెండవ అనుచరుడు నీవు తెలిపిన వెలకు నేను నీ గుర్రమును ఖరీదు చేయలేను, ఎందుకనగా నీ గుర్రము వెల నీవు చెప్పినదానికి రెండు రెట్లు అధికముగా ఉండుననెను. మరల బహుశా నీకు గుర్రము వెల తెలియదు కావచ్చును అనెను. అయినకూడ ఆ గుర్రపు యజమాని అంత పెద్దమొత్తంను తీసుకొనుటకు నిరాకరించెను. పైగా నా గుర్రము అంతపెద్ద మొత్తంనకు వెల చేయదని తెలసి నేను ఎలా తీసుకోగలనని తెలపెను. ఈ విధముగా వారిరువురిలో మాట మంతి కొనసాగు చుండెను. చివరికి మూడవ వ్యక్తి ద్వారా వెల నిర్ధారించుకొనిరి. ఆ ఇరువురు అనుచరులు అనుసరించినది నిజమైన ఇస్లాం భోధన. ప్రతి వ్యక్తి తన హక్కు తీసుకునే బదులు ఇతరుల హక్కులను చెల్లించు, స్థాపించుటకు ప్రయత్నించ వలెనని ఇస్లాం ఆదేశించుచున్నది.( హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఈ కథను వినుపించుచున్న రోజులలో ధర్నాలు కొనసాగుచుండెను) ఏరోజున ఈ భోధనలపై అమలు జరుగునో ఆ రోజున ఈ దర్నాలన్నియు అంతమవును. కాని ఏవ్యక్తి అయిన తన హక్కును కొరుచున్నచో, అతను ఆ హక్కుకు అర్హుడైనచో దానిని నెరవేర్చడము అతి చిన్న సత్కార్యముగా భావించ బడును. చాలా కాలం నుండి మనము ఇతరుల హక్కులను అనుభవించడం, వాటి నుండి ప్రయోజనం పొందడము అనునది ఇస్లామేతర భోధన. (10వ పేజి)

### ఖాదియాన్ వార్షిక బహిరంగ సభను గూర్చిన ముఖ్య ప్రకటణ:-

డిసంబర్‌లో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభ ఖాదియాన్‌ను గూర్చి బదర్ వార పత్రికలో 125వ వార్షిక బహిరంగ సభ అని ప్రకటిస్తూ రావడం జరిగింది. ఈ చారిత్రాత్మకమైన సభతో పాటు సయ్యద్నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు అనుమతినిచ్చిరి. ఈ కార్యక్రమాలను గూర్చి ముందుగానే సంబంధిత జమాఅత్‌లకు సర్కులర్ ద్వారా సమాచారంను కూడ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగముగానే " తారీఖే అహ్మదియ్యత్ ఖాదియాన్" శాఖ వారు కొన్ని పరిశోధనలు, పరిశీలనలు జరిపిన పిదప సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిదిలో 2019లో నిర్వహించబడే వార్షిక బహిరంగ సభ 125వ సభ కాదు, 126వ సభ అవుతుందని విన్నవించుకోగా,

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇందుకు అనుమతినవ్వడం జరిగింది. పైగా నిర్ధేశించబడిన కార్యక్రమాలను కూడ కొనసాగించ వచ్చునని అనుమతినిచ్చిరి. కావున పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

ఈసూక్తిలో అల్లాహ్ తాలా విశ్వాసుల విశిష్టతలను గూర్చి తెలియ పర్చడం జరిగింది. అనగా అధికారము లభించినప్పుడు, బలహీనతలు, అశాంతి తరువాత ప్రశాంత వాతవరణం, అనుకూల పరిస్థితులు నెలకొన్నప్పుడు, స్వతంత్రముగా ప్రార్థనలు చేస్తూ, ధార్మిక సిద్ధాంతాలను అనుసరించు స్వేచ్ఛ కల్గినప్పుడు, తమ వ్యక్తిగత ప్రయోజనాలకు, తమ ఆకాంక్షలను నేరవేర్చుకొనుటకు ప్రయత్నించకుండా నమాజ్‌ను స్థిరపర్చువారు, నమాజ్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధను కల్గియుండువారు,..........చెడుల నుండి దూరం చేయువారు విశ్వాసు లనబడుదరు.

కావున ప్రతీ అహ్మదీయుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, కేవలం మస్జిద్‌లను నిర్మించినంత మాత్రమున వారి లక్ష్యము నెరవేరదు. ఆ లక్ష్యము స్వచ్ఛతతో అల్లాహ్ తాలాను ప్రార్థించుటకు ప్రయత్నించి నప్పుడు, తమ నమాజ్‌లను స్థిరపర్చుకున్నప్పుడు మాత్రమే నెరవేరుతుంది. సామూహికముగా నమాజ్ సల్పుటకు మస్జిద్‌లకు రావలెను. నమాజ్ సల్పునప్పుడు తమ తమ శ్రద్ధలను అల్లాహ్‌వైపు కేంద్రీకరించవలెను. ఒకవేళ ఏకాగ్రత అటు ఇటు వెళ్ళినచో వెంటనే తిరిగి అల్లాహ్‌పై ఏకాగ్రత కేంద్రీక రించుటకు ప్రయత్నించవలెను.

కావున ఈ సిద్ధాంత పరమైన విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అదేమనగా, తొందరపడకూడదు, శాశ్వతముగా అల్లాహ్‌తో అనుబంధమును ఏర్పర్చుకుంటూనే ఉండాలి. అతని ముందు మోకరిల్లుతూనే ఉండాలి. చివరికి ఒక రోజు షైతాన్ తన ఓటమిని స్వీకరిస్తూ పారిపోతుంది. కాని తొందరపడినచో, నమాజ్‌లను స్థిరపర్చుటకు నిరంతరం కృషి చేయనిచో మానవుడు షైతాన్ ఆధినంలోకి చేరుకొనును.

కావున ఈ మధ్యలో ఉన్నటువంటి పరదాలను తొలిగించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఎవరైతే భక్తి శ్రద్ధలతో నావద్దకు వచ్చెదరో, నా గురించి తెలుసుకొని, నన్ను అర్థం చేసుకుంటూ నా వద్దకు వస్తారో నేను కూడ వారి వద్దకు వచ్చెదనని అల్లాహ్ తాలా తెలిపెను.

మేము చాలా నిష్టాపరులము, చాలా కాలం నుండి నమాజ్‌లు వదలకుండా చేస్తున్నాము కాని మాకు ఎలాంటి దైవా సహాయం లభించడం లేదని అనేకులు చెప్పుకుంటారు. వీరు తమను తాము నిష్టాపరులని భావించు కుంటారు. దేవుని దాసులమని ప్రగల్భాలు పలుకుతుంటారు, కాని వీరికి ఎలాంటి దైవ సహాయ సహకారములు లభించవు. అందుకు గల కారణం వీరు కేవలం ఆచరము, సాంప్రదాయము కొరకే నమాజ్‌లు సల్పుతుంటారు, కేవలం ప్రదర్శితమైన ప్రార్థనలు చేస్తుంటారు, ఆధ్యాత్మిక ఎదుగుదలను గూర్చి ఎలాంటి ఆలోచనలు ఉండవు.

నేను కేవలం జమాఅత్‌లో అధిక సభ్యులు ఉండ డాన్ని మాత్రమే ఇష్టపడను." హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని తెలియపర్చునప్పుడు జమాఅత్ సభ్యుల సంఖ్య 4 లక్షల మంది అని పేర్కొనడం జరిగింది. బహుశా 4 లక్షల కన్న ఎక్కువగానే ఉండవచ్చును. కాని నిజమైన జమాఅత్ సభ్యులనగా, కేవలం చేతిలో చేయి వేసి బైఅత్ చేయడం కాదు. బైఅత్ యొక్క వాస్తవికతను తెలుసుకొని అందుకు అనుగుణముగా నడుచుకోవడం.

మస్జిద్‌లను నిర్మించడంతో పాటు ఇస్లాం నిజమైన బోధనలను ఈ దేశ ప్రజలందరికి అందించ వలెను. వారు కూడ ఏకైక అల్లాహ్‌ను ఆరాధించునట్లు చేయవలెను. మనము కూడ మనలో గొప్ప గొప్ప మార్పులు కల్పించుకున్నప్పుడే ఇది సాధ్యమగును. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహించు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 అక్టోబర్ 2019 ( 25 ఇఖాహ్ 1398 హి.ష) తేదీన జమాఅత్ అహ్మదియ్య జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

اَلَّذِيْنَ إِنْ مَّكَّنّٰهُمْ فِي الْاَرْضِ اَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَاَمَرُوْا بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ وَلِلّٰهِ عَاقِبَةُ الْاُمُوْرِ (హజ్: 42) అనగా వారికి మేము భూమిపై వైభవమును ప్రసాదించినచో వారు ప్రార్థన (నమాజ్‌లను) స్థిరపర్చుదురు. దానము (జకాత్) చేయుదురు. సత్కర్మలను ఆదేశింతురు. దుష్కర్మలను ఆపుదురు. ప్రతి విషయపు అంతము అల్లాహ్ ఆధీనములోనే యున్నది.

ఈసూక్తిలో అల్లాహ్ తాలా విశ్వాసుల విశిష్టతలను గూర్చి తెలియ పర్చడం జరిగింది. అనగా అధికారము లభించినప్పుడు, బలహీనతలు, అశాంతి తరువాత ప్రశాంత వాతవరణం, అనుకూల పరిస్థితులు నెలకొన్నప్పుడు, స్వతంత్రముగా ప్రార్థనలు చేస్తూ, ధార్మిక సిద్ధాంతాలను అనుసరించు స్వేచ్ఛ కల్గినప్పుడు, తమ వ్యక్తిగత ప్రయోజనాలకు, తమ ఆకాంక్షలను నేరవేర్చుకొనుటకు ప్రయత్నించకుండా నమాజ్‌ను స్థిరపర్చువారు, నమాజ్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధను కల్గియుండువారు, మస్జిద్‌లను జనావాసాలుగా మార్చువారు, మానవులకు సేవ చేయువారు, దైవభీతిని మనస్సులో కల్గించుకొని అనాథలు, పేదవారి కోసం తమ సంపదను ఖర్చుచేయు వారు, ధార్మిక వ్యాప్తి కొరకు త్యాగాలు చేయువారు. అల్లాహ్ ధర్మమును వ్యాపింపజేయుటకు తమ ధనమును ఖర్చు చేసి దానిని పవిత్రం చేసుకొనువారు, మంచి మాటలవైపు స్వయముగా శ్రద్ధచూపుతూ ఇతరులను కూడ మంచివైపు ఆహ్వానించువారు, అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చువారు, చెడుల నుండి స్వయముగా దూరముంటూ ఇతరులను కూడ చెడుల నుండి దూరం చేయువారు విశ్వాసు లనబడుదరు. ఎందుకనగా ఈ పనులన్నింటిని వారు దైవభీతిని కల్గియుండి, అల్లాహ్ తాలా ఆదేశానుసారం నడుచుకుంటూ ఆచరిస్తూంటారు. అందుకోసమే అల్లాహ్ తాలా వారి పనులలో సత్ఫలితాలను అనుగ్రహిస్తాడు. ఎందుకనగా అన్ని విషయాలలో తుది నిర్ణయం అల్లాహ్‌యే తీసుకొనును. కావున ఏ పనినైతే అల్లాహ్ ఆదేశానుసారం, అతని అనుమతితో, అతని భీతిని మదిలో కల్పించుకుంటూ ప్రారంభించడం జరుగునో నిశ్చయముగా ఆ పని సఫలీకృతమవుతుంది. కావున మనలో ప్రతి ఒక్కరు ఈ సిద్ధాంతమును అర్థం చేసుకున్నచో అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందువారల మగుదుము.

మీరు ఇక్కడ మహ్దీ ఆబాద్‌లో మస్జిద్‌ను నిర్మించారు. అదే విధముగా కొన్ని రోజుల క్రితం ఫుల్డా మరియు వేజ్‌బాదన్ ప్రాంతాలలో కూడ మస్జిద్‌ల ప్రారంభోత్సవాలు జరిగాయి. అహ్మదియ్య జమాఅత్ జర్మని 100 మస్జిద్‌లను నిర్మించే కార్యక్రమములో ఈ మస్జిద్‌లను నిర్మించే భాగ్యమును పొందుతుంది. నిశ్చయముగా జమాఅత్ సభ్యులు కూడ అల్లాహ్ తాలా ఆదేశాను సారం నడుచుకుంటూ తమ ప్రార్థనల ప్రామాణి కమును పెంచుకోవడం కోసం మస్జిద్‌ల నిర్మాణం కోసం తమ ధనంను ఖర్చు చేయుచున్నారు. పాకిస్తాన్ నుండి ప్రస్థానం చేసి ఇక్కడి దేశాలకు చేరుకున్న తరువాత అందరి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. కావున ఈ పరిస్థితి మనం అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయుటకు, మనం ఏకమై నమాజ్‌లను స్థాపించుటకు అతని గృహాలను నిర్మించుటలో ఖర్చు చేయువైపు మన శ్రద్ధను మళ్ళించుటకు అనుకూలముగా ఉండాలి. అంతేగాకా సామూహికముగా నమాజ్ సలుపుట వైపు, అల్లాహ్ తాలా పట్ల ప్రత్యేక శ్రద్ధ కలుగునట్లు మన నమాజ్‌లలో ఆసక్తి పెంచుటలో, స్వతంత్రముగా అల్లాహ్ హక్కులను నెరవేర్చుటకు అనుకూలముగా ఉండాలి.

పాకిస్తాన్‌లో మనకు ధార్మిక స్వేచ్ఛ లేదు. అక్కడి దేశ చట్టాలు మస్జిద్‌లను నిర్మించుకొనుటకు మనకు అనుమతులు ఇవ్వడంలేదు. స్వతంత్రముగా మనం నమాజ్‌లు సల్పే అవకాశంను కూడ ఇవ్వడం లేదు. మనకు అల్లాహ్ తాలా హక్కులను చెల్లించు అనుమతి లేదా ప్రార్థనలు చేసుకొను హక్కుకు కూడ కల్పించడం లేదు. కాని ఇక్కడ మనం అల్లాహ్ తాలా హక్కులను చెల్లించుడం కొరకు మస్జిద్‌లను నిర్మించుకుంటున్నాము. ఆర్థిక పరంగా కూడ అల్లాహ్ తాలా మనకు చాలా విపృతను కల్పించాడు. అందుకే మనం అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలని ఆలోచించాలి. మన ఆధ్యాత్మిక, గుణగణాల స్థితులను మెరుగు పర్చుకోవడం కోసం మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశాము. కావున మన ఈ మస్జిద్‌లు మన లక్ష్యాన్ని చేర్చునవి కావలెను. మన ఆలోచన ఈ విధముగా ఉండాలి. ఇందుకు అనుగుణముగా నడుచుటకు ప్రయత్నించాలి. ఈ విషయాన్ని ఇక్కడ ఉన్నటువంటి అహ్మదీయులందరు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మనస్సులో స్థిరపర్చుకొని, ఆచరణాత్మకముగా నిరూపించి చూపాలి. లేనిచో మస్జిద్‌లను నిర్మించడం నిష్ప్రయోజనమగును.

కావున ప్రతీ అహ్మదీయుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, కేవలం మస్జిద్‌లను నిర్మించినంత మాత్రమున వారి లక్ష్యము నెరవేరదు. ఆ లక్ష్యము స్వచ్ఛతతో అల్లాహ్ తాలాను ప్రార్థించుటకు ప్రయత్నించి నప్పుడు, తమ నమాజ్‌లను స్థిరపర్చుకున్నప్పుడు మాత్రమే నెరవేరుతుంది. సామూహికముగా నమాజ్ సల్పుటకు మస్జిద్‌లకు రావలెను. నమాజ్ సల్పునప్పుడు తమ తమ శ్రద్ధలను అల్లాహ్‌వైపు కేంద్రీకరించవలెను. ఒకవేళ ఏకాగ్రత అటు ఇటు వెళ్ళినచో వెంటనే తిరిగి అల్లాహ్‌పై ఏకాగ్రత కేంద్రీక రించుటకు ప్రయత్నించవలెను. నమాజ్‌లోనే మనం అల్లాహ్ తాలాతో సంభాషించగలమనే వాస్తవాన్ని గ్రహించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. కేవలం మొక్కుబడి తీర్చుకోకూడదు, వంగడాలు, లేవడాలు చేయకూడదు, కేవలం అరబి పదాలనే ఉచ్చరించకూడదు. తమ మాతృభాషలో కూడ అల్లాహ్‌ను ప్రార్థించాలి. అల్లాహ్ తాలాను కలుసుకొను విధముగా నమాజ్‌లను సల్పుటకు ప్రయత్నించాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిష్టాపరుని విశిష్టతలను, విశ్వాసుని ప్రత్యేకతలను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. వారు يُقِيمُونَ الصَّلٰوةَ ను చేయుదురు. అనగా వారు నమాజ్‌లను స్థిరపర్చుదురు. నిష్టాపరుడు తన సామర్థ్యము మేరకు నమాజ్‌ను స్థిరపర్చుటకు ప్రయత్నించును. అనగా ఎప్పుడైన నమాజ్ పడిపోయినచో దానిని స్థిరపర్చును. మరల ఇట్లనిరి. నిష్టాపరుడు దేవునికి భయపడును. మరియు నమాజ్‌ను స్థిరపర్చును. ఈ స్థితిలో అనేక విధాలైన ఆలోచనలు, పరిపరి భ్రమలు కల్గుతుంటాయి. అవి కల్గిన తరువాత అతని శ్రద్ధను మళ్ళుతుంటుంది. మనస్సులో ఆందోళనలను, ఆలోచనలను కల్పించి అల్లాహ్ పట్ల ఉన్న భక్తిభావనను దూరం చేస్తుంటాయి. మనస్సులో కలిగే ఆందోళనలు, ఆలోచనల వలన అల్లాహ్ వైపు నుండి శ్రద్ధ మరలుటనే నమాజ్ పడిపోవడం అంటారు. మరల దానిని నిలబెట్టడం అనగా మన శ్రద్ధను అల్లాహ్‌వైపు కేంద్రీకరించు కోవడం. అది కూడ మనస్సులో ధార్మికత ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. మరల ఇట్లనిరి. ఒక విశ్వాసి, ఒక నిష్టాపరుడు మనస్సు చేయు ఆందోళనకర పరిస్థితులలో కూడ నమాజ్‌ను స్థిరపర్చుటకు ప్రయత్నించును. అనగా నమాజ్‌లో ఆలోచనలు, ఊహలు వచ్చి నమాజ్ నుండి శ్రద్ధ మళ్ళుతుంది. కాని నిష్టాపరత స్ఫూర్తిప్రకారం మనస్సును అదుపులో పెట్టుకొనుచు నమాజ్‌పై ఏకాగ్రతను కల్పించుకోవడం చాలా ముఖ్యం. అతని శ్రద్ధను మరల నమాజ్‌వైపు కేంద్రీకరించుటకు ప్రయత్నించవలెను. దేవుని పట్ల భక్తిని ఏర్పర్చుకోవడం నమాజ్‌ను నిలబెట్టడడం అంటారు. మరల ఇట్లనిరి. వారు కష్టపడుతూ, యాతన పడుచూ పదే పదే నమాజ్‌ను నిలబెట్టెదరు. ఒకవేళ మానవుడు స్థిరత్వముతో నమాజ్‌ను నిలబెట్టు చున్నచో, నేను నమాజ్‌లలో ఉన్నత ప్రామాణికస్థాయిని పొందాలని ప్రయత్ని ంచుచున్నచో, అట్టివారికి అల్లాహ్ తాలా తన వాక్యముల ద్వారా మార్గదర్శనము చూపు సమయం కూడ వచ్చును.

మరల వారు (అ) మార్గదర్శము అంటే ఏమిటి? అని మార్గదర్శ కమును గూర్చి వివరిస్తూ ఇట్లు తెల్పినారు. ఆ స్థితి ఎలా ఉండుననగా, అందులో నమాజ్‌ను నిలబెట్టడం, దాని స్థిరత్వం కొరకు ప్రయత్నించడం అంటూ ఏమి ఉండవు. నమాజ్ పడిపోయింది అనే సమస్యమే ఉండదు. నమాజ్ నుండి శ్రద్ధ మరలింది కావున మళ్ళి శ్రద్ధను కల్గించుకోవాలనే సమస్య కూడ ఉండదు. ఇలాంటి ఏ సమస్య ఉండదు. మార్గదర్శకం పొందిన తరువాత నమాజ్ అతనికి ఆహారమువలే గోచరిస్తుంది. ఆకలి దప్పికల వలే తల్లడిల్లి పోతుంటారు. అన్నం తినడం మానవ శరీరానికి ఏ విధముగనైతే అనివార్య మవుతుందో ఆదే విధముగా అతని ఆధ్యాత్మిక ఎదుగుదలకు నమాజ్‌లు కూడ అనివార్యమవుతుంటాయి. నమాజ్‌లే ఆహారముగా గోచరిస్తుంటాయి. మరల ఇట్లనిరి. ఏ విధముగానైతే బాహ్య ఆహారము లేకుండా మానవ జీవన మనుగడ కొనసాగదో ఇక్కడ ఈ విషయాన్ని నేను వివరముగా తెల్పుచున్నాను. అనగా ఏ విధముగానైతే మనవుడు ప్రాణాలతో ఉండడానికి ఆహారమును తీసుకుంటాడో అదే విధముగా నమాజ్‌లు లేకుండా విశ్వాసుల జీవన మనుగడా కూడ శూన్యం గానే తలపిస్తుంది. కేవలం ప్రాణాలను కాపాడుకోవడానికే ఆహారమును తీసుకోరు, అభిరుచిని ఆస్వాదించుటకు కూడ ఆహారమును తీసుకుంటారు. వారు (అ) మరల ఇట్లనిరి. ఏ విధముగానైతే తీవ్రమైన దాహం వేసినప్పుడు చల్లటి మంచినీరు త్రాగడం వలన ఎంతటి ఆనందము, అభిరుచి లభిస్తుందో అదే విధముగా విశ్వాసులు నమాజ్‌ల ద్వారా ఆధ్యాత్మిక అభిరుచిని, సంతృప్తిని ఆస్వాధిస్తుంటారు. ఎందుకనగా దాహం వేసినవారు ఎంతో ఇష్టముగా, దాహం తీరునంత వరకు మంచినీటిని త్రాగుతారు, కావున నీటిని సేవించడం వలన వారు ఆనందాన్ని, సంతృప్తిని పొందుతారు. దాహం వేసినప్పుడు, దాని తీవ్రత అధికముగా ఉన్నప్పుడు, ఎక్కడ మంచినీరు లభించనప్పుడు, ఏమి చేయాలో తోచనప్పుడు ఒక్కసారిగా మంచినీరు లభించినచో, అది కూడ చల్లని మంచినీరు లభించినచో, ఆ నీటిని త్రాగుతు న్నప్పుడు వచ్చే ఆనందము, అనుభూతి వర్ణణాతీతం. అట్టి ఆనందములు, అనుభూతులే ఒక స్వచ్ఛమైన మార్గదర్శకుడు నమాజ్‌లు సలుపడం వలన పొందుతాడు. మరల మరొక ఉదాహరణను కూడ వారు (అ) ఇచ్చారు. ఒకరు ఆకలితో అలమటిస్తుండగా, అతనికి ఒక్కసారిగా రుచికరమైన, ఇష్టమైన ఆహారము లభించినచో దానిని భుజించినప్పుడు అతనికి చెప్పలేనంత ఆనందం కల్గుతుంది. ఇలాంటి ఆనందమే ఒక స్వచ్ఛమైన విశ్వాసికి నమాజ్‌లు సల్పుచు న్నప్పుడు కల్గుతుంది. ఇలాంటి నమాజ్‌లే వాస్తవానికి నిజమైన నమాజ్‌లు అనబడుతాయి. అందుకే ఇష్టముతో నమాజ్‌లు సలుపాలి గాని భారంగా భావించి నమాజ్‌లు సలుపకూడదు. మరల హుజూర్ (అ) మరొక ఉదాహరణ ను కూడ ఇచ్చారు. స్వచ్ఛమైన విశ్వాసునికి నమాజ్ ఒక మత్తులా ఉంటుంది. సమయానికి మత్తు తీసుకోనిచో వారికి ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంటుంది. ఏ విధముగానైతే మత్తుకు అలవాటు పడిన వ్యక్తి సమయానికి మత్తు తీసుకొనిచో ఎలా తికమక పడుతాడో, ఏమి చేయాలో అర్థం కాని స్థితి ఏర్పడుతుంది. అదే పరిస్థితి ఒక స్వచ్ఛమైన విశ్వాసికి నెలకొంటుంది. కాని అతడు నమాజ్ సల్పినచో అతని మనస్సులో ఒక ఆనందం, సంతృప్తి కల్గుతుంది. హుజూర్ (అ) మరల ఇట్లనిరి. నిజమైన నమాజ్‌ను సలుపేవారికి లభించే ఆనందమును, సంతృప్తిని మనం పదాలలో వర్ణించలేము. మరల వారిట్లనిరి. విశ్వాసులు, నిష్టాపరులు నమాజ్‌లో ఆనందమును పొందుతారు. అందుకే నమాజ్‌ను చాలా జాగ్రతగా సలుపవలెను. మరల ఇట్లనిరి. నమాజే అభివృద్ధికి మూలం, అందం. అందుకే నమాజ్ విశ్వాసికి అభ్యనతి అనే నానుడి గలదు. దాని ద్వారనే వారు దేవుని వరకు చేరుకుంటారు. (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 309-310)

కావున మనం మస్జిద్‌లను నిర్మించినచో ఇలాంటి నమాజ్‌లు సల్పుటకై నిర్మించవలెను. మనం ఆ అభ్యనతిని సాధించుట కొరకే మస్జిద్‌లను నిర్మించ వలెను. ఇదే మన అభ్యున్నతి కావలెను. అల్లాహ్ తాలా వరకు చేరు మార్గము కూడ ఇదే. ఈ మార్గము ద్వారనే అల్లాహ్ తాలాతో సంభాషించు అవకాశము లభించును. ఈ అవకాశము ఎలా దక్కుతుంది? అని నిరాశ చెందకూడదు. నిరంతరం ప్రయత్నించినచో అల్లాహ్ తాలా ఈ స్థాయిని మనకు తప్పకుండా అందించును.

ఈ ఆంశంపై అనేకులు నేడు కూడ నన్ను ప్రశ్నిస్తుంటారు. నమాజ్‌లో శ్రద్ధ కలుగడం లేదు అని నాకు ఉత్తరాలు కూడ వ్రాస్తుంటారు. ప్రయత్నిస్తూ శ్రద్ధను కల్గించుకోవడమే ఈ సమస్యకు పరిష్కారం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భేటీలో కూడ ఒక మిత్రుడు "కొన్ని రోజుల నుండి నా మనస్సులో నమాజ్ పట్ల అభిష్టం, ఆసక్తి కలుగడం లేదు. ఇందువలన నేను చాలా ఇబ్బంది పడుచున్నాను. ఎందుకనగా ఒక్కసారి నేను నమాజ్ యొక్క రుచిని ఆస్వాది ంచాను. అనవసరముగా అనుమానాలు కల్గుతుంటాయి. వాటిని నేను ఎదుర్కొ న్నప్పటికి ఆ ఆలోచనలు నన్ను వెంటాడుతూనే ఉంటాయి. ఇందుకై నేను ఏమి చేయాలి?. అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానమిచ్చిరి. " మానవుడు ఇలాంటి ఆలోచనలకు బలికాకుండ ఉండడం కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు ఉపకార ముగానే చెప్పుకోవచ్చును. ఆలోచనలు వస్తుంటాయి, ఈ విషయం గుర్తించ గలిగారు, అవి ఆధిక్యపడకుండా చూసుకున్నారు. మానవుడు ఇలాంటి ఆలోచనలు తనను అధికముగాకుండా చూసుకోవడం కూడ పుణ్యస్థితిగానే పేర్కొనవచ్చును. అందుకు కూడ అల్లాహ్ తాలా పుణ్యమును అందిస్తాడు. ఎంతో దయామయుడు, కరుణామూర్తి అయినా దైవం అతడు. చెడు అంటే ఏమిటి? అనే విజ్ఞత వ్యామోహభరిత మనస్సుగలవారికి ఏమాత్రం తెలియదు. అతనికి మంచి చెడుల విజ్ఞత లేనందున చెడుపనులు చేస్తూనే ఉంటాడు. కాని పాశ్చాత్తపము చెందు మనస్థత్వము గలవారు తప్పులు చేసినచో భయపడు తుంటారు, చేసిన తప్పుకు సిగ్గుపడుతుంటారు. ఇది పాశ్చాత్తపము చెందు మనస్థత్వము గల వ్యక్తి స్థితి. చెడు చేసినప్పుడు భయాందోళనలు కల్గినప్పుడు, తప్పుచేశాననే ఆలోచన కల్గి సిగ్గుపడినప్పుడు, వాటి నుండి దూరంగా ఉ ండుటకు ప్రయత్నించును. కావున అలా సిగ్గుపడి, పాశ్చాత్తాపము చెందినందుకు కూడ అల్లాహ్ తాలా ప్రతిఫలమును అందించును. ఇలాంటి వ్యక్తి మనస్సుకు బానిస కాడు. కావున బాధపడవలసిన అవసరం అంతగా ఏమి లేదు. ఒకవేళ ఆలోచనలు, భ్రమలు కల్గినచో వాటిని దూరం చేసుకొ నుటకు ప్రయత్నించినచో అందుకు కూడ ప్రతిఫలము లభించును. అల్లాహ్ తాలా ప్రయత్నించినందుకు కూడ ప్రతిఫలమును అందించును. ఇలాంటి వ్యక్తి మనస్సుకు బానిసకాడు. మానవుడు ఈ స్థితికి కూడ చేరుకోవలెను. అంతేగాని ఇంత చిన్న విషయానికి మనస్సులో బాధను పెంచుకోకూడదు. ఎందుకనగా ఇందులోనే గొప్పగొప్ప పుణ్య స్థాయిలు గలవు. చివరికి అల్లాహ్ తాలా స్వయముగా తేజస్సును, సంతృప్తిని అందించును. దేవుని కరుణ అవతరించును. చల్లదనం ఆవహించును. చివరికి వారు తమ లక్ష్యముకు చేరుకుంటారు. కావున మానవుడు ఎన్నడు అలసిపోకూడదు. అందుకే సజ్దాలో యా హయ్యూ యా కయ్యూమ్ బిరహమతిక అస్తఘీస్‌ను చాలా అధికముగా చదువవలెను. ఇట్లనిరి. సజ్దాలో యా హయ్యూ యా కయ్యూమ్ బిరహమతిక అస్తఘీస్‌ను పదే పదే పఠించవలెను. కాని తొందరపడడం చాలా ప్రమాదకరం అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. అందుకే తొందరపడకూడదు. ఇస్లాంలో మానవుడు ధైర్యశాలి కావలెను. తొందరపాటు చూపువారు ధైర్యవంతులు కాజాలరు, వారు పిరికివారని అనబడుదురు. సంవత్సరాల కొద్ది చేసిన ప్రయత్నం, కృషి వలన చివరికి షైతాన్ దాడులు బలహీన పడుతాయి. అలా అది పారిపోతుంది. (మల్ఫూజాత్ సంపుటి7, పుట 347).

కావున ఈ సిద్ధాంత పరమైన విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అదేమనగా, తొందరపడకూడదు, శాశ్వతముగా అల్లాహ్‌తో అనుబంధమును ఏర్పర్చుకుంటూనే ఉండాలి. అతని ముందు మోకరిల్లుతూనే ఉండాలి. చివరికి ఒక రోజు షైతాన్ తన ఓటమిని స్వీకరిస్తూ పారిపోతుంది. కాని తొందరపడినచో, నమాజ్‌లను స్థిరపర్చుటకు నిరంతరం కృషి చేయనిచో మానవుడు షైతాన్ ఆధినంలోకి చేరుకొనును. సాధారణముగా మనకు కనిపించునదేమనగా మానవుడు తొందరపడును. వెంటనే ఫలితాలు వెలువడనిచో దుఆలు చేసినను ఎలాంటి ప్రయోజనం కలుగదు అని నిరాశ చెందుతాడు. ఇక్కడ గుర్తుంచు కోవలసిన మరొక విషయమేమనగా మానవుడు కేవలం ప్రాపంచిక జీవనం కొరకే పదే పదే దుఆలు చేయకూడదు. ఇలాంటి దుఆలను అల్లాహ్ తాలా ఆమోదించడు. హాం అల్లాహ్ తాలాతో తమ ఆధ్యాత్మిక, ప్రాపంచిక ప్రగతి కొరకు దుఆ చేయవచ్చును. అల్లాహ్ తాలా సామిప్యంను కోరుకోవలెను. అప్పుడే అల్లాహ్ తాలా మానవునికి చేరవవును. ఆ తరువాత ఆ వ్యక్తి ప్రాపంచిక అవసరాలను కూడతీర్చును. కావున అల్లాహ్ తాలాను యాచించడానికి కూడ కొన్ని పద్ధతులు, నియమ నిబంధనలు గలవు. వాటిని అనుసరించవలసి ఉ ంటుంది. ఒకవైపు అల్లాహ్ తాలా ఉద్ఊని అస్తజిబ్‌లకుం మీరు నన్ను పిలువండి, నేను మీ పిలుపును ఆలకిస్తాను అని బోధిస్తూ మరొక వైపు దాసుడు పిలిచినను అతడు పలుకకపోవడం ఎలా సాధ్యమవుతుంది?. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును వివరిస్తూ ఇలా తెల్పిరి.:

నమాజ్‌లో దుఆలు మరియు దురూద్‌లు గలవు. ఇవి అరబి భాషలో గలవు. కాని నమాజ్‌లలో మీరు మాతృభాషలో దుఆలు చేయకూడదని ఎక్కడ నిషేధించబడలేదు. భక్తి, మనస్సు సంతృప్తి కలుగుటయే నమాజ్ అని అల్లాహ్ తాలా తెలిపెను. భక్తిని పెంచుకొనుము, మనస్సును సున్నితముగా చేసుకొనుము. మనస్సు భయంతో అల్లాహ్ ముందు నిలబడినట్లుగా ఉ ండవలెను. అతనినే యాచించునట్లు ఉండవలెను. ఇలా చేసినప్పుడు ప్రజలు పాపముల నుండి దూరముండ గలరు. మరల ఇట్లనిరి. భక్తి శ్రద్ధలను ఏర్పర్చుకున్నవారి పాపములు త్వరగా దూరమవుతాయి. ఇన్నల్ హసనాత్ యుజ్‌హిబ్నా సయ్యిఆత్ అనగా పుణ్యములు పాపములను దూరము చేయును. ఇక్కడ హసనాత్ అనగా నమాజ్‌లు అని అర్థం. తమ మాతృభాషలో దుఆలు చేసినప్పుడే ఆ దు:ఖము, శ్రద్ధ ఏర్పడుతాయి. మానవుని హృదయం కరుగుతుంది. మానవుడు తమ తమ మతృభాషలో దుఆలు యాచించినప్పుడే ఈ స్థితి నెలకొంటుంది. అప్పుడే తాను ఏమి యాచిస్తున్నది అతనికి కూడ అర్థ మవుతుంది. మరల ఇట్లనిరి. అందుకే మీరు మీ మీ మాతృభాషలో దుఆలు చేయండి. అదే విధముగా అల్లాహ్‌తాలా మనకు నేర్పించిన దుఆలను కూడ తప్పకుండా యాచించవలెను. వాటిని కూడ వేడుకోవలెను. అందులో అత్యుత్తమమైన దుఆ ఫాతిహా దుఆ. ఎందుకనగా అది సంక్షిప్తముగా, సమగ్రముగా ఉండును. ఫాతిహాలో అల్లాహ్ తాలా ఒక దుఆ నేర్పించాడు. అదేమనగా ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్ దీనికి చాలా విశృతమైన భావం గలదు. ఈ విషయాన్ని తెలియపర్చుతూ వారు (అ) ఇట్లనిరి. ఒక భూస్వామికి భూమిని ఎలా సాగుచేయాలో తెలిసినచో అతడు ఆ భూమి విషయంలో సిరాతే ముస్తఖీమ్‌కు చేరినవాడగును. ఒక భూస్వామికి వ్యవసాయం చేయు విధానం వచ్చినప్పుడు, నగాలి దున్నడం వచ్చినచో, విత్తనాలు విత్తడం వచ్చినప్పుడు, ఏ సమయంలో ఎరువులు వేయాలి, ఏ సమయంలో నీళ్ళు పెట్టాలి?. ఎప్పుడు పిచికారి చేయాలి?. అనే విషయాలు తెలిసినచో అతడు ఈ వ్యవసాయ రంగంలో సిరాతే ముస్తఖీమ్‌పై ఉన్నాడని అర్థం. అనగా తన రంగంలో, వ్యవసాయ క్షేత్రంలో సిరాతే ముస్తఖీమ్‌ను అనుసరించాడని అర్థం. అదే విధముగా అల్లాహ్‌ను చేరుటకు కూడ సిరాతే ముస్తఖీమ్ అన్వేషించాలి. దుఆలు కూడ చేయాలి. ఓ అల్లాహ్! నేను నీ పాపాత్ముడనైన దాసుడిని, దారి తప్పినాను, కావున నీవు నాకు మార్గమును చూపుము అని దుఆ చేయవలెను. ఏ మాత్రం సిగ్గుపడకుండా చిన్న పెద్ద విషయాలన్ని అతనినే యాచించుము. ఎందుకనగా మనకు అనుగ్రహించువాడు అతడొక్కడే. అతడే మన కోరికలను తీర్చును. అధికముగా దుఆలు చేయువాడే అధిక పుణ్యాత్ముడు. ఎందుకనగా

## పుత్రికోత్సహం:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని, తూర్పు గోదావరి జిల్లా, దొంతికూర్ గ్రామములో జమాఅత్ సేవలందిస్తున్న మన ముఅల్లిమ్ సిల్‌సిలా గౌ॥ ముహమ్మద్ అక్బర్ గార్ల దంపతులకు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దివి: అక్టోబర్ 21, 2019న కుమార్తె జన్మించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆ కుమార్తెను వఖ్ఫే నౌ శుభప్రదమైన శాఖలో చేర్చుచు, కాఫియ అక్బర్ అని నామకరణం చేశారు. (అల్ హందులిల్లాహ్)

ఈ శుభ సంధర్భములో ఆ పాప ఆయురారోగ్యములతో సుదీర్ఘ జీవితం పొందుటకు, ఉత్తమమైన ధార్మిక సేవకురాలిగా ఎదుగుటకు బదర్ పాఠకులందరు దుఆలు చేయగలరు.

(ముహమ్మద్ జావేద్, బదర్ వార పత్రిక సంచారకులు)

ఒక పిసినారి వ్యక్తి, ఎంతటి పిసినారి అనగా అతనిని మించిన పిసినారి మరొకరు ఉండరు. అలాంటి వ్యక్తి ఇంటి ముందు ఒక యాచకుడు ప్రతిరోజు వెళ్ళి యాచించినచో ఏదో ఒకరోజు అతనికి కూడ తప్పక సిగ్గువేయును. ఎంతో కొంత దానం చేయును. అలాంటిది అల్లాహ్‌ను యాచించువారు, అది కూడ అనంత కరుణామయుడైన ఆ అల్లాహ్‌ను యాచించినప్పుడు ఎలా పొందకుండా ఉండగలడు. కావున గుర్తుంచుకోవలసి నదేమనగా యాచించు వాడు తప్పకుండా పొందుతాడు. నమాజ్‌కు గల రెండవ నామము దుఆ. అందుకే ఇలా తెలుపడం జరిగింది. ఉద్‌ఊని అస్తజిబ్లకుం, మీరు నన్ను వేడుకొనుడు, నేను మీకు తప్పక అనుగ్రహించెదను. మరల ఇట్లనెను. వ ఇజా సఅలక ఇబాది అన్ని ఫిన్ని ఖరీబున్ ఉజీబు దావత్తదాయి ఇజా దాఆని. అనగా నా దాసుడు నన్ను గూర్చి నిన్ను ప్రశ్నించినప్పుడు నేను చాలా సమీపంలోనే ఉన్నాను. నేను యాచించువారి దుఆలను వారు యాచించి నప్పుడు ఆమోదిస్తాను. మరల వారు (అ) ఇట్లనిరి. కొందరు అతని ఉనికిపై అనగా అల్లాహ్ ఉనికిని అనుమానిస్తుంటారు. కాని అల్లాహ్ తాలా తన ఉనికికి నిదర్శనముగా ఇలా సమాధానమిస్తున్నాడు. అదేమనగా, మీరు నన్ను పిలువండి, నన్నే యాచించండి, నేను కూడ మిమ్ములను పిలుస్తుంటాను, మీరు కోరినది ఇస్తాను, మిమ్ము గుర్తుపెట్టుకుంటాను.

ఒకవేళ కొందరు వ్యక్తులు మేము ఎంత పిలిచినను అతడు ఎలాంటి సమాధానమివ్వడం లేదని ఆరోపించినచో దానికి సమాధానమునిస్తూ మరల వారు(అ) ఇట్లనిరి. చూడుము. మీరు ఒకచోట నిలబడి మీ నుండి దూరముగా ఉన్న వ్యక్తిని పిలువాలనుకున్నప్పుడు మొదటి విషయం అతడు నీ నుండి దూరముగా ఉండడం వలన, రెండవది మీ చెవులో వినికిడి లోపం ఉండడం వలన అనగా మీకు సరిగా వినబడక పోవడం వలన అతడు మీ పిలుపును విని మరల మీకు సమాధానం ఇచ్చినను మీరు చెవిటి వారు కావడం వలన అతని సమాధానంను వినలేక పోవుదురు. ఎందుకనగా మీకు వినికిడి లోపం గలదు. అందుకే దూరపు పిలుపునుగాని సమాధానంను గాని వినలేరు. మరల ఇట్లనిరి. కాని నెమ్మది నెమ్మదిగా మీ మధ్యలో ఉన్నటువంటి పరదాలు, లోపాలు దూరమైనచో మీరు కూడ తప్పకుండా వినగలుగుతారు. ఎంతగా మీరు అల్లాహ్ సమీపంనుకు చేరుటకు ప్రయత్నించెదరో అంతగా మీరు అతని అలకిడిని వినగలుగుతారు. మరల ఇట్లనిరి. ఈ ప్రపంచం సృష్టించినప్పటి నుండి అతడు తన ప్రియమైన భుక్తులతో సంభాషించిన ఆనవాళ్ళు మనకు లభిస్తునే ఉన్నాయి. ఒకవేళ ఇలా సంభాషణల పరంపర జరగనిచో అతడు ఉన్నాడనే విషయమే నెమ్మది నెమ్మదిగా అందరు మరచిపోయేవారు. అందుకే మనం అతని పిలుపును వినడమే లేదా అతనిని దర్శించుకొని, సంభాషించడమే అతని ఉనికికి నిదర్శనము. కావున నేడు దర్శన భాగ్యానికి ప్రతిరూపమే అతని సంభాషణల పర్వము. కాని ఎప్పటి వరకైతే అతనికి మరియు అతని యాచకునికి మధ్య పరదా ఉండునో అప్పటి వరకు ఆ యాచకుడు అతని పిలుపును వినలేడు. మధ్యలో ఉన్న పరదా తొలిగిపోగానే అతడు వినడం ప్రారంభించును. (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 226-227)

కావున ఈ మధ్యలో ఉన్నటువంటి పరదాలను తొలిగించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఎవరైతే భక్తి శ్రద్ధలతో నావద్దకు వచ్చెదరో, నా గురించి తెలుసుకొని, నన్ను అర్థం చేసుకుంటూ నా వద్దకు వస్తారో నేను కూడ వారి వద్దకు వచ్చెదనని అల్లాహ్ తాలా తెలిపెను. ఈ విషయాన్నే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. నా దాసుడు నావైపు ఒక్క అడుగు వేసినను, నేను అతని వైపు రెండు అడుగులు వేయుదును. నా దాసుడు నా వైపు నడుచుకుంటూ వచ్చినచో నేను నా దాసునివైపు పరుగెత్తుకుంటూ వస్తాను. (సహి బుఖారి కితాబుత్తౌహీద్, బాబ్ జికరున్నబియు వ రివాయతు హదీస్ 7536).

కావున ఎక్కడైన లోపమున్నచో అది మన వద్దనే. కావున మనం అల్లాహ్ తాలా వైపునకు పరుగెత్తుటకు ప్రయత్నించవలెను. అతని మార్గమును పొందుటకు, అతనిని చేరుటకు కూడ అతనినే సహాయము కోరవలసి యున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినామని వాగ్దానము చేయు మనము కూడ అల్లాహ్ తాలా సామిప్యంను పొందుటకు అన్ని విధాలుగా ప్రయత్నించవలసి యున్నది. మస్జిద్‌లను నిర్మించండి, ఇస్లాంను గూర్చి ప్రచారం చేయండి అనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒకటి రెండు మాటలను ఆచరించడంతో సరిపోదు. అన్నింటిని ఆచరించుటకు ప్రయత్నించాలి. ఇందుకోసం అల్లాహ్ తాలాతో సహాయమును కూడ కోరుకోవలెను. మన ప్రయత్నంతోపాటు అల్లాహ్ తాలా సహాయసహకారములు మనకు అందినప్పుడే మనం సఫలీకృతులం కాగలము. ఈ విషయాన్నే వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

గుర్తుంచుకోవలసిన విషయమేమనగా బైఅత్ చేయునప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకున్నచో అందులో శుభము కలుగును. ఆపై ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చనచో అందులో ప్రగతి సాధించగలము. కాని ఇలా ప్రాధాన్యతనివ్వడం మీ చేతిలో లేదు. ఇందుకోసం దైవ సహాయ సహకారములు తప్పక తమవెంట ఉండవలెను. అందుకోసమే అల్లాహ్ తాలా సహాయ సహకాములు తప్పనిసరిగా కావలెను. అల్లాహ్ తాలా ఇట్లనెను. వల్లజీన జాహదుఫీనా లనహదియన్నహుం సుబులన అనగా ప్రయత్నించు వారు తప్పకుండా మా మార్గం ద్వారా మమ్ము చేరుకుంటారు. ఏ విధముగానైతే ఒక రైతు విత్తనాలు జల్లిన తరువాత వాటిని సరిగా పట్టించుకోకుండా, వాటికి సరిగా నీరు పెట్టకుండా వాటిని సరిగా చూసుకోకుండ ఉన్నచో ఆ విత్తనాలు సరిగా మొలకెత్తవో అనగా ముందుగా ఆ విత్తనాలు మొలకెత్తవు, ఒకవేళ మొలకెత్తిన అవి బలంగా ఉండవు. వాటంతట అవే ఎండిపోతాయి. కావున మీరు కూడ అదే విధముగా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని ప్రతీరోజు గుర్తుచేసుకోకపోయినచో, దేవుడా నీవే మాకు సహాయంను అందించు అని దుఆలు చేయకుండా ఉన్నచో దైవానుగ్రహము లభించదు. మరల ఇట్లనిరి. అల్లాహ్ తాలా సహాయ సహకారములు లేకుండా మానవునిలో మార్పు రాలేదు. అల్లాహ్ సహాయ సహకారములు లేకుండా మానవునిలో ఎన్నడు మార్పు అనేది కలుగదు. అందుకోసమే అతని అనుగ్రహమును పొందుటకు, అతని సహాయ సహకారములను పొందుటకు దుఆలు తప్పకుండా చేయవలసి ఉంటుంది. మరల ఇట్లనిరి. దొంగలు,దోపిడిగాళ్ళు, వ్యభిచారం వంటి నేర ప్రవృత్తి కల్గిన వారు ఎల్లప్పుడు ఆ ఆలోచనలోనే ఉండరు. అప్పుడు అప్పుడు వారు చేస్తున్నది తప్పు అనే ఆలోచన కల్గుతుంది. ఇలా ప్రతి పాపాత్ముడు ఏదో ఒక రోజు తానా చేయుదాని పట్ల సిగ్గుపడును. దీని ద్వారా మానవునిలో కూడ మంచిచేయాలనే సద్భావన ఉన్నట్లు తెలుస్తుంది. కావున ఈ ఆలోచనలు పటిష్టం కావలంటే అల్లాహ్ తాలా సహాయ సహకారములు కూడ ఉండవలెను. అందుకోసమే 5 పర్యాయములు సల్పునట్టి నమాజ్‌లో ఫాతిహా చదువమని ఆదేశించడం జరిగింది. అందులో ఇయ్యాక నబుదు వ ఇయ్యాక నస్తయీన్ అనగా మేము నిన్నే ఆరాధిస్తాము, నీ నుండే

### అభ్యున్నతి కొరకు దుఆ:-

అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన దుఆల ఫలితముగా తెలంగాణ రాష్ట్రములోని నల్గొండ జిల్లా, బండ్లపెల్లి గ్రామానికి చెందిన షేక్ రహీమొద్దీన్ తండ్రి షేక్ లాల్ ముహమ్మద్ గారు టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైనారు. (అల్ హందులిల్లాహ్)

ఈ శుభ సంధర్భములో వీరి ఉద్యోగ సాఫల్యముతో పాటు ఆధ్యాత్మిక, ప్రాపంచిక జీవనాభ్యునతి కొరకు జమాఅత్ సభ్యులందరు దుఆలు చేయగలరు. (ముహమ్మద్ జావేద్, బదర్ వార పత్రిక సంచారకులు)

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

సహాయమును కోరుతాము అని నేర్పించడబడింది.

ఇందులో కూడ రెండు విషయాలు గలవు. అనగా ప్రతి సత్కార్యములో శక్తి, ప్రణాళిక, ప్రయత్నం తప్పక ఉండాలి. అనగా ఏ సత్కార్యము చేయదలచి నను అల్లాహ్ తాలా మనకు ఇచ్చినటు వంటి శారీరక శక్తిని, అందుకు కావాలసిన ప్రణాళికను, కృషిని పూర్తి స్థాయిలో ఖర్చు చేయుటకు ప్రయత్నించ వలెను. ఇది నఅబుదు ను సూచిస్తుంది. అనగా ప్రార్థనను. ఎందుకనగా ఒక వ్యక్తి కేవలం దుఆలు చేస్తూ, ప్రయత్నాలు చేయకుండా ఉన్నచో ఆ వ్యక్తి ఎన్నడు సఫలీకృతులు కాజాలడు. కేవలం దుఆ వలనే సఫలీకృతులు కాలేరు, అందుకు తగిన ప్రయత్నాలు కూడ చేయాలి. అప్పుడే విజయమును పొందును. ఒక రైతు విత్తానలు జల్లి, మరల ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా కూర్చున్నచో అతడు ఏ విధముగా ప్రతిఫలమును పొందగలడు. ఇది అల్లాహ్ సాంప్రదాయము. ఇతడు కేవలం విత్తానాలు జల్లి దుఆలు చేస్తూ కుర్చున్నచో ఇతడు తప్పకుండా కోల్పోవును. వాటికి నీళ్ళు పెట్టకుండా, వాటికి తోట పని సరిగా చేయకుండా, దానిని కాపాడుటకు తగిన చర్యలు తీసుకోనిచో అతడు ఎలా పంటను పొందగలడు. ఉదా॥ ఇద్దరు రైతులు ఉన్నారు. వారిలో ఒకరు చాలా శ్రమించి, రాత్రిభవళ్ళు ఒకటి చేసి, సాగు చేసి, కష్టపడుతాడు, చివరికి అతడు సఫలీకృతుడు అవుతాడు. అందుకు భిన్నముగా రెండవ రైతు అసలు కష్టపడడు, లేదా తక్కువగా కష్టపడుతుంటాడు. అలాంటప్పుడు రెండవ వ్యక్తి పంట దిగుబడి సరిగా రాదు. కొన్ని సందర్భాలలో అతడు ప్రభుత్వానికి కట్టవలసిన శిస్తూకు సమానంగా కూడ ఆదాయం రాబడి రాదు. ఫలితముగా అతడు నష్టపోవును. ఇదే విధముగా ధార్మిక పనులు కూడ ఉంటాయి. వారిలోనే దాంబికులు, వారిలోనే అసమర్థులు, వారిలోనే మంచివారు, అబ్దాలులు, గౌసులుగా అవతారమెత్తుతారు. ప్రజలందరు ఒకే విధముగా ఉంటారు. అయినా కూడ వారిలోనే కొందరు దాంభికత్వమును కల్గి ఉంటారు, మరి కొందరు అసమర్థులుగా తయారవుతుంటారు, ఏ పని చేయడానికి సిద్ధముగా ఉండరు. కాని వారిలోనే కొందరు సత్పుర్షులుగా జన్మనెత్తుతారు. వారిలోనే కొందరు అబ్దాల్ స్థాయికి చేరుతుంటారు. మరి కొందరు ఖుత్బు స్థాయికి, మరి కొందరు గౌస్ స్థాయికి చేరుకుంటారు, ఇలా దేవుని సాన్నిహిత్యపు స్థాయికి చేరుకుంటారు. కొందరు 40 సంవత్సరాలుగా నమాజ్‌లు సల్పుతూనే ఉంటారు కాని వారి వ్యవహారిక స్థాయి మొదటి రోజు ఉన్నట్లుగానే ఉంటుంది. వారిలో ఎలాంటి మార్పు రాదు, ఎలాంటి ప్రగతిని సాధించరు. 30 రోజుల ఉపవాసాలతో ఎలాంటి మార్పును సాధించలేక పోతారు. అనగా రమజాన్ మాసపు 30 రోజులు ఉసవాసాలు ఉన్నా కూడ వారిలో ఎలాంటి మార్పు రాదు. రమజాన్ ముగియగానే మళ్ళి వారి స్థితి మొదటికే వస్తుంది.

మేము చాలా నిష్టాపరులము, చాలా కాలం నుండి నమాజ్‌లు వదలకుండా చేస్తున్నాము కాని మాకు ఎలాంటి దైవా సహాయం లభించడం లేదని అనేకులు చెప్పుకుంటారు. వీరు తమను తాము నిష్టాపరులని భావించు కుంటారు. దేవుని దాసులమని ప్రగల్బాలు పలుకుతుంటారు, కాని వీరికి ఎలాంటి దైవ సహాయ సహకారములు లభించవు. అందుకు గల కారణం వీరు కేవలం ఆచరము, సాంప్రదాయము కొరకే నమాజ్‌లు సల్పుతుంటారు, కేవలం ప్రదర్శితమైన ప్రార్థనలు చేస్తుంటారు, ఆధ్యాత్మిక ఎదుగుదలను గూర్చి ఎలాంటి ఆలోచనలు ఉండవు. ఏ ఏ పాపాలలో మునిగి ఉన్నాము అని కూడ చూసుకోరు, నాలో ఏఏ లోపాలు ఉన్నవి అని కనీసం ఒక్కసారైన వారు ఆలోచించరు. నిజాయితితో ప్రాయశ్చిత్తం చేసుకుందామనే ఆలోచనయే వారికి రాదు. ఎప్పుడు పాపాపు పనులే. ముందుగా మానవుడు తనలో ఉన్న తప్పులను తెలుసుకున్నప్పుడే స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తంను చేసుకోగలడు. ప్రాశ్చాత్తాపం చెందగలడు. కాని వారు అలా ఆలోచించరు కావున మొదటి స్థితిలోనే ఉంటారు. ఇలాంటి వ్యక్తులు జంతువులను తీసిపోరు. అలా వారు పశువుల మాదిరిగానే జీవిస్తుంటారు. మనషులకు, పశువులకు ఎలాంటి తేడా ఉండదు. ఇలాంటి నమాజ్‌లు అల్లాహ్ వైపు నుండి వినాశనంను తీసుకవస్తాయి. అట్టి నమాజ్‌లు స్వీకరించబడవు, తిరిగి ముఖము మీదే కొట్టబడుతాయి. తనతో పాటు అభివృద్ధిని తీసుకవచ్చునదే నమాజ్. ఏ విధముగానైతే ఒక వైద్యుడి చేతిలో ఒక అస్వస్థకుడు ఉన్నప్పుడు అతనికి ప్రతిరోజు ఈ మందులు వేసుకొమ్మని వైద్యుడు చూచించినప్పుడు, వాటిని 10 రోజులుగా వాడినను అతనికి స్వస్థత ఆనవాళ్ళు కనిపించనప్పుడు ఆ మందులు తనకు ప్రయోజన కరమైనవి కావని గ్రహించి వాటిని అతడు మార్పించుకుంటాడు. అందుకే ఆచార, వ్యవహారలతో చేయు నమాజ్‌లు నమాజ్‌లు అనబడవు. (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 225-226) కావున ఆ విధానలను కూడ మార్చుకోవలసి ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందని ఆలోచించాలి?. ఎందుకనగా నేను మీ దుఆలను స్వీకరిస్తుంటానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినప్పుడు, మరి నా దుఆలు ఎందుకు స్వీకరించబడడం లేదని ఆలోచించాలి. కావున అల్లాహ్ సామిప్యంను చేర్చునదే నమాజ్ అనబడుతుంది.

మరల నమాజ్ ప్రాముఖ్యతను తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి: "నమాజ్ వాస్తవానికి దుఆయే అనబడును. నమాజ్‌లో పలుకు ఒక్కొక్క పదము దుఆలకే సంకేతము. ఒకవేళ నమాజ్‌లో మనస్సు నిమగ్నం కానిచో దైవశిక్షకు సిద్ధముగా ఉండవలెను. ఎందుకనగా ఏ వ్యక్తి అయితే దుఆ చేయకుండా నమాజ్ సల్పుతాడో అతడు స్వయముగా తనకు తానే వినాశనంలో పడ వేసుకున్న వాడగును. ఒక అధికారి నేను దు:ఖార్థుల దు:ఖాన్ని దూరము చేయుదునని, కష్టాలో ఉన్నవారికి సహాయంను అందిచెదనని, చాలా దయా స్వభావుడినని, నిస్సహాయులకు చేయుతను అందిస్తానని పదే పదే ప్రకటిస్తు న్నప్పటికి కష్టాలలో ఉన్నవ్యక్తి అతని ముందు నుండే వెళ్ళుచూ అతని ప్రకటన పట్ల శ్రద్ధ చూపనిచో, తన కష్టాలను చెప్పుకొని సహాయం ఆర్జించనిచో అతడు నాశనం కాకుండా మరేమి కాగలడు?. దేవునిది కూడ ఇదే పరిస్థితి. అతడు అందరికి విశ్రాంతిని, సౌకర్యాన్ని కల్పించుటకు సిద్ధముగా ఉన్నప్పటికి అందుకు నిబంధన ఏమిటనగా, అతనిని ఆర్జించవలెను, మరియు దుఆలు ఆమోదించ బడుటకు అతని పట్ల అవిధేయత ప్రదర్శించకుండా ఉండాలి. దుఆలు కూడ పదే పదే బాధతాప్తతో చేయాలి. ఎందుకనగా రాళ్ళను కూడ ఒకదానితో మరొకటి కలపి రుద్దినచో అందులో నుండి మంట పుట్టును. " (మల్ఫూజాత్, సంపుటి 7, పుట 70)

మనం ఈ స్థితిని మనలో కల్పించుకున్నప్పుడే అనగా మన నమాజ్‌లు మన ఆచరణలు కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు అర్హతను సాధించినప్పుడే అల్లాహ్ తాలా కూడ మన భయాందోళనలను మన నుండి దూరం చేసి మనకు శాంతిని చేకూర్చును. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, ఇక్కడ మనకు లభించినదంతయు అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే మనకు లభించినది. ఇందులో రెట్టింపు కూడ అల్లాహ్‌తాలా అనుగ్రహము వలనే జరుగుతుంది. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహమును సాధించుకొనుటకు అల్లాహ్ తాలా హక్కులైన ప్రార్థనలను సల్పుటవైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెయును, అదే విధముగా అతని దాసుల హక్కులను నెరవేర్చుటకు తప్పకుండా ప్రయత్నించవలెను. మనం ఏ స్థాయి మేరకు నమాజ్‌లను స్థిరపర్చుటకు ప్రయత్నిస్తున్నాము అనే విషయాన్ని మీరే

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

స్వయముగా పరిశీలించుకోవచ్చును. ఏ స్థాయి మేరకు మనలోని ప్రతి ఒక్కరికి అల్లాహ్ తాలాతో అనుబంధము ఉన్నది?. అందుకు ఎంతగా ప్రయత్నిస్తున్నాము అని చూసుకోవాలి. ఏ స్థాయి మేరకు ప్రపంచ పనులు మన నమాజ్‌లకు అవరోధాలుగా మారుచున్నాయి అని మనం చూసుకోవాలి. అవిశ్వాసం, విశ్వాసం మధ్యగల తారతమ్యాలను తెలియజేయునట్టి విషయం నమాజ్‌ను విడిచిపెట్టుటయే అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ఉపదేశాన్ని మనం ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. (సహి ముస్లిం కితాబుల్ ఈమాన్, .....హదీస్ 82)

అవిశ్వాసం, విశ్వాసంను ఏ విధముగా వేరు చేసిచూడగలము. అది కేవలం నమాజ్‌ను విడిచి పెట్టడం ద్వారానే తెలుస్తుంది. కావున మనం మస్జిద్‌లను నిర్మించుకున్నచో వాటి హక్కులను నెరవేర్చుటకు కూడ ప్రయత్నించ వలెను. తమ ప్రార్థనల ప్రామాణికమును మేరుగు పర్చుకోవలసిన అవసరం కూడ గలదు. ఆర్థిక త్యాగాల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం కూడ గలదు. స్వయముగా సత్కార్యములను ఆచరిస్తూ, తమ సద్గుణాలను చక్కదిద్దు కుంటూ, ఇతరులను కూడ సత్కార్యములు చేయమని ప్రేరేపించవలసిన అవసరం కూడ చాలా గలదు. స్వయముగా ఈ ప్రాంతములోని చెడు అలవాట్లు, చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంటూ, ఇతరులను కూడ దూరంగా ఉండ మని తెలియజేయ వలసిన అవసరం ఎంతైన గలదు. అలా కానిచో మనం చేసిన బైఅత్ వాగ్దానము కూడ కేవలం పదాలకే పరిమిత మవుతాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశమును కూడ మనం ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. వారిట్లు తెల్పిరి.

“ దేవుని సంకల్పాలే మీ సంకల్పాలుగా, దేవుని ప్రీతిలోనే మీ ప్రీతి ఉన్నట్లుగా, తమకంటూ ఏమి లేదని సర్వం దైవాధీనంలోనే ఉన్నాయని భావించు నట్లుగా మీలో మార్పు రావలెను. శుభ్రత అనగా మనస్సులో దేవుని యొక్క సిద్ధాంతాలకు, విశ్వాసలకు వ్యతిరేకమైన ఎలాంటి ఆలోచనలు కలుగకుండా ఉండడం. అతని సంకల్పము నా సంకల్పానికి అనుకూలముగానే ఉందని, అతని ప్రీతి నా ప్రీతిలోనే మమేకమైనదని చూడనంత వరకు అల్లాహ్ తాలా ఎవరికి సహాయము నందించడు. ”

మరల ఇట్లనిరి. “ నేను కేవలం జమాఅత్‌లో అధిక సభ్యులు ఉండ డాన్ని మాత్రమే ఇష్టపడను.” హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని తెలియపర్చునప్పుడు జమాఅత్ సభ్యుల సంఖ్య 4 లక్షల మంది అని పేర్కొనడం జరిగింది. బహుశా 4 లక్షల కన్న ఎక్కువగానే ఉండవచ్చును. కాని నిజమైన జమాఅత్ సభ్యులనగా, కేవలం చేతిలో చేయి వేసి బైఅత్ చేయడం కాదు. బైఅత్ యొక్క వాస్తవికతను తెలుసుకొని అందుకు అనుగుణముగా నడుచుకున్నప్పుడు, నిజాయితిగా తమలో మార్పును కల్పించు కున్నప్పుడు, వారి జీవితం పాపాల నుండి పూర్తిగా దూరమైనప్పుడు, వ్యామోహ పూరిత మనస్థత్వం నుండి, షైతాన్ చేతిలో నుండి పూర్తిగా బయటపడి దేవుని ప్రీతిలో నిమగ్నమైనప్పుడు, దేవుని హక్కులను మరియు అతని దాసుల హక్కులను విశాల దృక్పథంతో నెరవేర్చినప్పుడు, ధర్మస్థాపన కొరకు, ధార్మిక ప్రచారం కొరకు వారిలో ఒక ఆవేదన కల్గినప్పుడు, తమ కోరికలను, ఆలోచనలను, కోరికలను పూర్తిగా విడనాడి దేవునికే అంకితమైపోయినప్పుడు నిజమైన జమాఅత్ అనబడు అర్హతను పొందగలము. దేవుడు ఇలా తెల్పుచున్నాడు: నేను మార్గదర్శకం చూపిన వారు తప్ప మిగిలిన వారందరు మార్గభ్రష్టులే, నేను తేజస్సు ప్రసాదించిన వారు తప్ప మిగిలిన వారందరు అంధులే, నేను ఆధ్యాత్మిక జీవితపు పానియంను త్రాపించి జీవితంనొసంగిన వారు తప్ప మిగిలిన వారందరు మృతులే. మానవుడిని మాధవుడి క్షమా గుణం కప్పిపుచ్చింది కాని, లేనిచో ప్రజలకు ఇతరుల అంతర్గత స్థితిని గూర్చి తెలిసినచో అనేకులు ఇతరుల సమీపంనకు వెళ్ళుటకు కూడ ఇష్టపడకపోవుదురు. మన తప్పిదాలను అల్లాహ్ తాలా క్షమాగుణం కప్పిపుచ్చింది. ఒకవేళ ఇతరుల లోపాలు, తప్పిదాలు ప్రజల ముందు బహిర్గతమైనచో కొందరు కొందరితో దూరముగానే ఉండే వారు, అందుకే తెలిపెను. అల్లాహ్ తాలా చాలా క్షమాప్రపూర్ణుడు, మానవ తప్పిదాలను గూర్చి ఇతరులకు ఏమాత్రం తెలియనీయడు. అందుకే మానవులు కూడ సత్కార్యములలో ఎల్లప్పుడు ముందుండుటకు ప్రయత్నించాలి. మరియు దుఆలు చేస్తూనే ఉండాలి. నిశ్చయముగా తెలుసుకొనుడు, జమాఅత్ సభ్యులలో మరియు సభ్యులేతరులలో ఒక స్పష్టమైన వ్యత్యాసం లేనిచో అల్లాహ్‌తాలా ఎవరికి బంధువు కాడు. మనం అహ్మదీయులము, బైఅత్ చేశాము, మనలో ఇతరులలో వ్యత్యాసం లేనిచో అల్లాహ్ ఎవరికి బంధువు కాడు. అలాంటప్పుడు ఒకరికి ఎందుకు గౌరవాన్ని కల్పిస్తాడు. ఎందుకు రక్షణ కల్పిస్తాడు. ప్రత్యేకత లేనప్పుడు, అల్లాహ్ తాలా ఎవరికి బంధువు కానప్పుడు ఒకరికి ఎందుకు గౌరవాన్ని కల్పిస్తాడు?, మరొకరిని ఎందుకు అవమానిస్తాడు?, వారిని ఎందుకు శిక్షిస్తాడు?. మరల ఇట్లనిరి. ఇన్నమ యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్ అనగా దైవభీతిని పెంపొందించుకొని దేవుని ఆకాంక్షకు వ్యతిరేకముగా ఉన్న వాటిని వదిలిన వారే నిష్టాపరులు. మనస్సును దాని కోరికలను, ప్రపంచాన్ని, దాని వైభోగాలను అల్లాహ్ ముందు వ్యర్థమైనవిగా భావించవలెను. విశ్వాసపు వాస్తవికత భిన్నపరిస్థితిలోనే తెలుస్తుంది. కొందరు ఒక చెవి ద్వారా వింటారు మరొక చెవి ద్వారా వదిలి పెడుతారు. ఈ విషయాలను మనస్సులో పదిల పర్చుకోరు. ఇలాంటి వారికి ఎన్ని మంచి మాటలు చెప్పినను వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా స్వయంభువు. ఎప్పటి వరకైతే పదే పదే బాధతాప్తతో దుఆలు చేయరో అప్పటి వరకు అతడు పట్టించుకోడు. చూడండి, ఒక భార్య లేదా కుమారుడు అన్యారోగ్యమునకు గురైనచో లేదా మరేదని ఆపదలో చిక్కుకున్నచో ఎంతగా దు:ఖించును. దుఆలో కూడ ఎప్పటి వరకైతే ఆవేధన, దు:ఖపూరిత భావనలు కలుగవో అప్పటి వరకు ఆ దుఆలు ఎలాంటి ప్రభావాన్ని చూపవు. స్వీకరించ బడుటకు భక్తిపారవశ్యంలు తప్పనిసరి కావలెను. ఈ నిబంధనను గూర్చి తెల్పుచూ అల్లాహ్ తాలా అమ్మన్ యుజీబుల్ ముజ్‌తర్ర ఇజా దాఅఉ వ యక్‌షిఫూ సూఆ పేర్కొనెను. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 136-137)

అనగా ఎవరు నిస్సహాయుడి దుఆ వినగలడు?. అతడు దేవునితో దుఆ చేసినప్పుడు అతని బాధను దూరము చేయును.

మరల వారు (అ) ఇట్లనిరి. మీకు మీరే సంస్కరించుకొనునప్పుడు మీ భార్య పిల్లలను కూడ సంస్కరించుకొనుటకు ప్రయత్నించుము. భార్య పిల్లలను సంస్కరించు బాధ్యత కూడ మీపైనే ఉంది. సత్కార్యములు చేయుచూ ఒకచోట నిలకడ ఉండకుండా సదా ముందడుగు వేయువారికే అల్లాహ్ సహాయ సహకారములు లభించును. చివరికి వీరే సఫలీకృతులవుతారు. కొందరిని మనం తరుచుగా చూస్తుంటాము. ప్రారంభములో వారిలో చాలా భక్తిపారవశ్యం, భక్తిభావములు చాలా అధికముగా ఉంటాయి. కాని రోజులు గడుస్తున్న కొద్ది వారిలో ఆ స్థితి తగ్గుతుంది, చివరికి వారి అంతిమము కూడ సఫలీకృతము కాదు. అందుకే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోఈ దుఆను నేర్పించడం జరిగింది. అస్లి లి ఫి జుర్రియతి. అనగా నా భార్య పిల్లలను





సంస్కరించుము. తమ స్థితి గతులలో పవిత్ర మార్పులు చేసుకొంటూ దుఆలతో పాటు తమ సంతానము భార్య కొరకు దుఆలు చేయవలెను. ఎందుకనగా అధిక ఆపదలు సంతానం లేదా భార్య లేదా ఇతర మానవుల వలన కల్గుతాయి. చూడండి ఆపదలో మొదటి ఆపద హజ్రత్ ఆదమ్ (అ) పై భార్య వలన వచ్చి పడింది, అదే విధముగా హజ్రత్ మూసా (అ) కు వ్యతిరేకముగా బల్అమ్ బ ఊర్ తన విశ్వాసంను నాశనం చేసుకొని నిలబడుటకు కారణం కూడ అతని భార్యయే. అందుకు కారణం తౌరాత్‌లో ఈ విధముగా లిఖించబడి యున్నది. బలఅమ్ బ ఊర్ భార్యకు ఆ దేశ చక్రవర్తి కొన్ని ఆభరణాలు ఇస్తానని చెప్పి వాటిని చూపించి హజ్రత్ మూసా (అ)కు వ్యతిరేకముగా తన భర్తను రెచ్చగొట్టించి హజ్రత్ మూసా(అ)ను శపించునట్లుగా బలఅమ్ బ ఊర్ భార్యను ఆ రాజు ప్రోత్సహించెను. కావున ఆభరణాల కోసం బలఅమ్ బ ఊర్ భార్య బల్అమ్ బ ఊర్‌ను హజ్రత్ మూసా(అ)కు వ్యతిరేకముగా మార్చివేసింది. మొత్తానికి భార్యల వలన కూడ చాలా మందిపై అనేక ఆపదలు వస్తుంటాయి. అందుకే వారిని సంస్కరించుటకు పూర్తిగా ప్రయత్నించవలెను. వారి కొరకు కూడ ప్రత్యేక శ్రద్ధతో దుఆలు చేయాలి." (మల్ఫూజాత్ 10, పుట 139).

మన పరిస్థితులలో పవిత్ర మార్పులను కల్పించుకొనుటకు అల్లాహ్ తాలా మనందరిని అనుగ్రహించుగాకా! తమ నమాజ్‌లను నిలుపుకుంటూ వాటిని ఉన్నత ప్రమాణాలకు చేర్చవలెను. తమ ధనమును కూడ పవిత్రముగా చేసుకోవలెను. తమ ప్రవర్తలను గొప్ప స్థాయికి చేర్చుకోవలెను. సత్కార్యములు చేస్తూ వాటిని వ్యాపింపజేయుటకు ప్రయత్నించాలి. దుష్కార్యముల నుండి స్వయముగా దూరముంటూ తమ సంతానమును కూడ దూరముంచుటకు ప్రయత్నించాలి. మస్జిద్‌లను నిర్మించడంతో పాటు ఇస్లాం నిజమైన బోధనలను ఈ దేశ ప్రజలందరికి అందించ వలెను. వారు కూడ ఏకైక అల్లాహ్‌ను ఆరాధించునట్లు చేయవలెను. మనము కూడ మనలో గొప్ప గొప్ప మార్పులు కల్పించుకున్నప్పుడే ఇది సాధ్యమగును. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహించు గాకా! (ఆమీన్).

ఇప్పుడు నేను ఈ మస్జిద్‌ను గూర్చిన కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించెదను. ఈ ప్రాంతానికి మనం మహ్దీ ఆబాద్ అని నామకరణం చేయడమైనది. ఈ ప్రాంతము నాహే అనే గ్రామములో గలదు. ఇక్కడి ప్రాంతీయ అహ్మదీయులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. ఈ భూమి వ్యవసాయానికి చెందిన భూమి. దీనిని1989లో కొనుగోలు చేయడమైనది. ఇందులోని కొంత భాగాన్ని వ్యవసాయ సాగు కొరకు జమాఅత్ కౌలుకు ఇచ్చినది. ఈ భూమిని కొనుగోలు చేసినప్పుడు ఇక్కడ ఫామ్ హౌజ్‌తో పాటు ఒక భవనం కూడ ఉండేది. ఆ భవనాన్ని మిషన్ హౌజ్‌గా ఉపయోగించు కొనుటకు అనుమతి కూడ లభించినది. ఇందులో ఉన్నటు వంటి పెద్ద హాలును మస్జిద్‌గా ఉపయోగించుటకు కూడ అనుమతినిచ్చారు. శ్రమాదానం ద్వారానే ఈ పనులన్ని చేయడం జరిగింది. ఇది రెండు అంతస్థుల భవనం. ఇందులో గతంలోనే ఒక మురబ్బి క్వార్టర్ నిర్మించడం జరిగింది. ఆ తరువాత 2010లో ఇక్కడి కౌన్సిల్ వారు ఫామ్ హౌజ్‌కు చెందిన భూమిలో కొంత భాగాన్ని ఆవాసయోగ్య నేలగా ప్రకటించడం జరిగింది. ఫలితముగా ఇక్కడ 12 ఫ్లాట్‌లతో గృహాలను నిర్మించడం జరిగింది. ఆ తరువాత పూర్తి స్థాయిలో మస్జిద్ నిర్మాణానికి కూడ అనుమతి లభించింది. 12 ఫ్లాట్‌లలో 2 ఫ్లాట్‌లను జమాఅత్ కొరకు ఉపయోగిస్తూ మిగిలిన 10 ఫ్లాట్‌లను విక్రయించింది. గతంలో కౌన్సిల్ తిరిగి తీసుకున్న భూమికి చెల్లించిన డబ్బు కన్న ఈ ఫ్లాట్‌లను విక్రయించిన మరియు ఈ భూమిని కొనుగోలు చేసిన డబ్బుకన్న ఎక్కువ మోతాదులో డబ్బు రావడం జరిగింది. మొత్తానికి బహుశా 8 సంవత్సరాలకు పూర్వం దీని శంకుస్థాపన కూడ నేనే చేశాను. ఇప్పుడు ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి దశకు చేరుకుంది. ఈ మస్జిద్ రెండంతస్థుల భవనం. మస్జిద్ ప్రాంతం 350 గజాలు, ఇందులో 210 మంది సులువుగా నమాజ్‌లు సలుపవచ్చును. మస్జిద్‌లో పై భాగం పురుషుల కొరకు, క్రింది భాగం మహిళల కొరకు కేటాయించడం జరిగింది. వజూ చేసుకోవడానికి, స్నానపు గదులు మొ॥నవి కూడ ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తానికి 5లక్షల 60వేల యూరోలు ఈ మస్జిద్ నిర్మాణం కొరకు ఖర్చు అయింది. ఇందులో 2లక్షల యూరోలకు కొద్ది పై మొత్తాన్ని ఇక్కడి ప్రాంతీయులు చందాలుగా చెల్లించారు. మిగిలిన డబ్బు 100 మస్జిద్‌ల స్కీంలో నుండి చెల్లించడం జరిగింది. అల్లాహ్ తాలా త్యాగాలు చేయువారందరి సంతానములో, సంపదలో శుభములు, లాభములు చేకూర్చుగాకా!, ఈ మస్జిద్ పూర్తి అయినందున గతంలో కన్న ఎక్కువగా ప్రార్థనల హక్కులను చెల్లించుదురు గాకా!. (ఆమీన్).

హజ్రత్ ఈసా అలైహిస్సలాం సిలువ నుండి రక్షించబడి తన శరీరంతో ఆకాశంపైకి వెళ్ళినాడు అనునది మన వ్యతిరేకుల అభిమతం. ఇది ఎలాంటి అభిమతం అనగా ఈ అభిమతం వలన పవిత్ర ఖుర్ఆన్ చాలా ఆక్షేపణకు గురి అవుతుంది. ఎందుకనగా క్రైస్తవులు హజ్రత్ ఈసా అలైహిస్సలాంను దేవుడని నిరూపించే ప్రతి ఒక్క ఆధారమును పవిత్ర ఖుర్ఆన్ పూర్తిగా ఖండించి వేసినది, కావున హజ్రత్ ఈసా అలైహిస్సలాం తండ్రి లేకుండ జన్మించినందున, ( దీనిని ఆధారము చేసుకొనియే దేవుడని చెబుతున్నారు) తండ్రి లేకుండ జన్మించుటయే ప్రత్యేకతగా భావించి, హజ్రత్ ఈసా అలైహిస్సలాం తన శరీరంతో ఆకాశంపై వెళ్ళినాడని, మరల ఈ ప్రపంచమునకు ఆకాశం నుండి దిగి వచ్చునని చాలా పెద్ద మోసమునకు ఒడిగడుచున్నారు. అంతేగాక పవిత్ర ఖుర్ఆన్ ఈ ప్రత్యేకతకు సమానమైన పోలికను చూపించి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ప్రత్యేకతను ఎక్కడ రద్దు చేసినదని, మీ దేవుడికి ఈ ప్రత్యేకతను రద్దుచేసే శక్తి కూడ లేదా? అని ఏదో ఒకరోజు, ఏవరో ఒకరు సమాధనం కోరేదరని పవిత్ర ఖుర్ఆన్ "ఇన్న మసల ఈసా ఇన్‌దల్లాహి కమసలి ఆధమ, ఖలఖ్‌తహు మిన్ తురాబిన్, సుమ్మ ఖాల లహు కున్ ఫయకూన్" అనే సూక్తితో పోల్చుతు హజ్రత్ ఈసా అలైహిస్సలాం ప్రత్యేకతను రద్దు చేసినది. మరల మేము హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణంను గూర్చి చర్చించుచు తెల్పునది ఏమనగా, ప్రవక్తలందరు పరమపదించారనే విషయం ఒక్కటే అనుచరలందరిని ఏకాభిప్రాయులను చేసినది. ఈ అభిమతంతోనే అనుచరులందరు కూడ పరమపదించారు. ఈ అభిమతమే పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఉద్దేశమునకు అనుగుణముగా ఉన్నది.

కావున అనుచరులందరు పరమపదించిన తరువాత కాలంలో హజ్రత్ ఈసా అలైహిస్సలాం తన శరీరంతో ఆకాశంపై ఉన్నాడని, ఈ అభిమతంపైనే మన పూర్వికులు ఏకాభిప్రాయమును కల్గియున్నారని వాగ్ధానం చేయడం చాలాపెద్ద తప్పు. హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ గారు ఇలాంటి వ్యక్తులను గూర్చి తన నిర్ణయమును కూడ తెల్పిరి, అది ఏమనగా: ఏ వ్యక్తి అయితే అనుచరుల తరువాత సమాజమంతయు ఒక సమస్యపై ఏకాభిప్రాయమును కల్గినదని ప్రకటించునో అతడు అసత్యవంతుడు.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ )

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.
طالب دعا : رضوان سلیم، ضلع ویسٹ گوداوری (صوبہ آندھرا پردیس)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
طالب دعا: شیخ میرا، جماعت احمدیہ جگدگری گٹہ ضلع حیدرآباد (صوبہ تلنگانہ)

(2వ పేజి తరువాత) అంతేగాక ఇతరుల హక్కులను మనహక్కుగా భావించుకొను అలవాటు మనలో కలదు, కావున మనము ఇతరుల హక్కులను చెల్లించడం లేదు. (సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 17. పుట 137) ఇది చాలా చెడు అలవాటు మరియు ఇస్లాం భోధనలకు విరుద్ధమైనది.

ఉదాహరణకు నేడు అభివృద్ధి చెందుచున్న దేశాలలో ఆలోచించకుండ ధర్నాలు చేయు అవకాశంను కల్పించడం జరిగినది. ఆ ధర్నాలకు హద్దులు కూడ నిర్ణయించలేదు. నేడు యు,కే వంటి దేశాలలో జూనియర్ డాక్టర్లు ధర్నాలు చేయుచున్నారు. వీటివలన రోగులు కలత చెందుచున్నారు. తమ హక్కులను నెరవేర్చుకునే ప్రయత్నంలో వైధ్యం చేయకుండానే రోగుల హక్కులను కాల రాయడమే గాక, వారి జీవితాలతో ఆడుకొనుచున్నారు. ఈ సారి సాగిన జపాన్ పర్యటనలో చాలా మంచి స్వభావికులైన ఒక క్రైస్తవ పాద్రి శాంతికి అసలు నిర్వచనమేమిటి ? దానిని ఎలా స్థాపించగలము?. శాంతికి అసలు నిర్వచనమేమిటో నేటి వరకు నాకు సరియైన సమాధానము లభించలేదు, అని ప్రశ్నించిన విషయం నాకు గుర్తున్నది. నేనింతకు ముందే దీని సమాధనమును ఇచ్చితిని. ఈ విషయంలో "తాము కోరుకొనునదే ఇతరులకు కోరుకొనుమని " ఇస్లాం తెలుపుచున్నదని, అలా చేసినప్పుడు ఒకరు మరొకరి హక్కులను స్థాపించిన వారగుదురు. హక్కులను స్థాపించినప్పుడు శాంతి ఏర్పడును. పరస్పరము శాంతి సందేశము కూడ పంపువారగుదురని నేను వారికి సమాదానం ఇచ్చితిని. అప్పుడు ఆ ఫాద్రి ఈ నిర్వచనమును నేను మొదటి సారి విన్నాను. నాకు చాలా నచ్చినదని తెలిపెను.

కావున నేడు ఇస్లాం మాత్రమే వ్యవహారము లన్నింటికి సరైన మార్గమును సూచించును. కాని దానిని ఆచరణాత్మకంగా చూపకుండ ప్రపంచమును మనవైపు మరల్చుకోలేము. మనము ఇతరుల హక్కులను తీసుకోవడంను వీడడమే గాకుండ శాంతిని స్థాపించుటకు మనము మన హక్కులను కూడ త్యాగము చేయవలసి వచ్చినచో త్యాగము చేసినప్పుడే శాంతి స్థాపితమగును. మన హక్కులను వీడడంలో మనకు ఎలాంటి నష్టము కలుగదు. ఎందుకనగా ఒక సమాజంలో ఇరువైపుల నుండి పరస్పరం హక్కులను చెల్లించుటకు ప్రయత్నములు కొనసాగుచున్నచోఒకవేళ రెండవ వ్యక్తి విశ్వాసుడైనచో అతడు ఏనాడు అన్యాయంగా ఇతరుల హక్కులను ఆశించడు. ఎప్పుడైతే ఈ మార్పు సంభవించునో అప్పుడు ఇతరుల హక్కులను ఏ ఒక్కరు ఆశించరు. కాని బాధ కరమైన విషయం ఏమిటనగా కొన్ని సార్లు మన జమాఅత్ లోని వారు కూడ తమ సోదరుల హక్కులను హరించివేసినట్లు లేదా తమ బంధువుల హక్కులను హరించివేసినట్లు మన ఖజాలో కూడ పిర్యాదులు అందుచున్నాయి. ఒకవేళ మనము ఈ ఇస్లాం భోధనలపై ఆచరించినచో ఖజాలోని అనేక సమస్యలకు పరిష్కార మార్గం లభించును.

తగాదాలను రూపుమాపడం కొరకు ఇస్లాం భోధనలు మనకు ఏమి నేర్పుచున్నవి, మరియు అనుచరుల నడవడిక ఏవిధముగా నున్నదని మనము చూసినచో మనకు హదీసుల ద్వారా అనేక విషయములు తెలియును. ఒకసారి హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మరియు ఇమామ్ హుస్సేన్ (ర.అ) మధ్య ఏదో తగాద తలెత్తెను. సోదరుల మధ్య అప్పుడప్పుడు చిన్న చిన్న తగాదలు జరుగుతుంటాయి. వాధనలు జరుగుతుంటాయి. హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) వ్యక్తిత్వం చాలా సున్నితమైనది, నెమ్మదస్తులు, కాని హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (ర.అ) వ్యక్తిత్వం ఉద్రేకమైనది, వారి మధ్య జగడం జరిగిన సందర్భములో హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అధికంగా కఠినత్వంను ప్రదర్శించిరి. అయిన కూడ హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) సహనంను, ఓర్పును వహించిరి. ఆ తగాద సమయంలో ఇతర అనుచరులు కూడ అచట ఉండిరి. తగాద ముగిసిన తదుపరి రోజు హజ్రత్ ఇమామ్ హసన్ ( ర.అ) తొందర తొందరగా ఎటో వెళ్ళు చుండగా ఒక వ్యక్తి చూసి మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారని వారిని అడిగెను. అప్పుడు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) నేను హుస్సేన్‌ను క్షమాపణలు అడుగుటకు వెళ్ళుచున్నాని తెల్పిరి. అందుకు ఆ వ్యక్తి నీవు క్షమాపణ అడగడం ఏమిటి? నిన్న తగాద జరుగుచున్న సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను, అంతేగాక హుస్సేన్‌యే మీతో కఠనంగా వ్యవహరించడాన్ని మేమందరం చూసినాము. కావున వారే మిమ్ముల‌ను క్షమాపణ అడుగవలయును. మీరు వారిని క్షమాపణ అడుగకూడదనెను. అందుకు హజ్రత్ ఇమామ్ హసన్ (ర.అ) మీరు చెప్పినది కూడ నిజమే కాని ఎప్పుడైన ఇరువురు వ్యక్తులు తగువులాడుకున్న పిదప వారిరువురిలో ఏవరైతే ముందుగా సందిచేసుకొనునో వారు రెండొ వ్యక్తి కన్న 500 సంవత్సరములు ముందుగా స్వర్గములో ప్రవేశించెదరని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు నాకు ఒక అనుచరుడు వివరించెను. కావున ఈ విషయమును వినడంతోనే నా హృదయంలో కల్గిన ఆలొచన ఏమనగా నేను నిన్న హజ్రత్ హుస్సేన్ నుండి కఠినత్వంను సహించినాను, అంతేగాక వారు నాతో దుర్బషలాడిరి. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ హుస్సేన్ క్షమించమని నావద్దకు వచ్చినచో, వారే ముందుగా సంది కుదుర్చుకున్నచో, నేను ఇరు లోకములలో నష్టపోవుదును. ఈ లోకములో కూడ నేను కఠినత్వంను సహించాను, పరలోకములో కూడ వెనుకంజలో ఉండెదను. అందుకే నేను తీసుకున్న నిర్ణయము ఏమనగా నాపై కఠినత్వం ప్రదర్శించినచో ప్రదర్శించని, కాని నేను ఇప్పుడు వారికన్న ముందే క్షమాపణ కోరుకొని వారికన్న 500 సంవత్సరములు ముందుగానే స్వర్గములో ప్రవేశించ దలుచుకున్నాను. అందుకే నేను వడి వడిగా క్షమాపణ కొరుటకు వెళ్ళు చున్నాని సమాధానం ఇచ్చిరి. ( సేకరణ: అల్ ఫజల్ మే23,1944, పుట 4. కాలం 2-3, సంపుటి 32, సంఖ్య 119) ఈ ఇస్లాం భోధనలను మనము ఆచరించుటకు ప్రయత్నించ వలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్ద వినిన మరోక వినోద కథను వినిపించుతు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: బహుశా ఇది హరీరి (ఇది ఒక అరభి పుస్తకము పేరు) లోని కథ, ఒక అతిథి స్నానము చేయుటకు ఒక స్నానవాటిక వద్దకు వెళ్ళను, ఆ స్నానవాటిక యజమాని దాని చుట్టు సేవకులను నియమించెను. కొన్ని దేశాలలో స్నాన వాటికలు ఉండును, వాటికి సేవకులను నియమించెదరు, వారు అతిథులకు స్నానములు చేయించెదరు, శరీరమునకు మెరుగులు పెట్టెదరు. అనుకోకుండ ఒక రోజు ఒక అతిథి వచ్చెను, కాని ఆ సమయంలో యజమాని లేకుండెను. ఆ అతిథి స్నానము చేయుటకు స్నానవాటిక లో ప్రవేశించగానే సేవకులందరు వచ్చి ఆ అతిథిని అతుకుపోయిరి. సాధారణంగా తలను సునాయసంగా రుద్దవచ్చును, కావున అందరు తలను పట్టుకొనిరి, వారిలో ఒకరు ఇది నా తల అని అనగా, మరొకరు ఇది నా తల అని అనుకొనసాగిరి. వారి ఈ మంతనాలు పెరిగి ఘర్షణకు దారి తీసెను. చివరికి పరస్పరం కత్తులతో గాయ పర్చుకొనిరి. కలకలము రేగటంతో పోలిసులు రంగ ప్రవేశం చేసిరి. సమస్యను కోర్టుకు తీసుకవెళ్ళిరి, కోర్టులో కూడ ఒక సేవకుడు ఇది నా తలయే అని వాదించగా మరొక సేవకుడు ఇది నా తలయే అని వాదించెను, చివరికి న్యాయ మూర్తి స్నానము చేయు అతిథిని అడుగగా ఆ అతిథి అయ్యా! వీరివురికి తలలేదు, వీరు మూర్ఖులు, వీరి మాటలకు నాకు ఎలాంటి ఆశ్చర్యం

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కలుగడం లేదు, కాని మీరు కూడ ఈ తల ఏవరిదని అడుగుచున్నందుకే నాకు ఆశ్చర్యము కలుగుతున్నది. వాస్తవానికి ఈ తల అతనిది కాదు, ఇతనిది కాదు, కేవలం అది నా తల మాత్రమే.

ప్రపంచపు తగాదలన్నియు ఈ విధముగ మూర్ఖంగానే ఉండునని తెల్పడం కొరకే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ వినోద కథను వినిపించిరి. ఇది నాది, అది నీది, సేవకులకు ఏమియు ఉండదు. ఒక స్వచ్ఛమైన ముసల్మాను లక్షణం గూర్చి ఇచట పెర్కొనడం జరిగినది. ఎప్పుడైతే తనకు తాను నేను దైవ దాసున్ని అని ఒక వ్యక్తి ప్రకటించు కొన్నప్పుడు అప్పుడు అతనికి తనదంటు ఏమియు ఉండదని దాని అర్థం. స్వచ్ఛమైన దైవదాసుడు ఏనాడు ఇది నీది, అది నాది అని సంభాషించడు. అతడు దైవ దాసుడు, ఎప్పుడైతే అతడు దైవ దాసుడనని తెలుపుకొనునో, అనాటి నుండి అతనిదంటు ఏమియు యుండదు, అంతా దైవమునకు చెందినదై యుండును. స్వచ్ఛమైన విశ్వాసుడిగా మార్పు చెందిన తరువాత ప్రతి ఒక్కటి దైవానిదే అని సంభాషించును. ఈ స్థాయికి చేరుకున్న తరువాత నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తదు అనే కోణంలో ఈ సంఘటణను వినిపించడం జరిగినది.

హ(జత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించి చూడుము. అందులో హ(జత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంనకు “అబ్దుల్లాహ్” దైవ దాసుడనే నామకరణం చేయడమైనది. “ లమ్మా ఖామా అబ్దుల్లాహ్” అనగా మనము దేవుని దాసులమైనప్పుడు మనదంటు ఏమియు ఉండదు. సర్వస్వమంతయు దేవునికే చెందినది. అందువలనే పవిత్ర ఖుర్ఆన్‌లో మేము విశ్వాసుల నుండి ధనము, ప్రాణమును తీసుకొందుము అని విపులీకరించి తెలుపడమైనది. బందు మిత్రులు, స్నేహితులందరు ప్రాణపు కోవలోకే వచ్చును. మిగిలిన సంపధంతయు ధనపు కోవలోకి వచ్చును. మానవుడు ఈ రెండింటికే యజమానిగా ఉ ండును. కాని విశ్వాసుల నుండి ఈ రెండింటినే మేము తీసుకొన్నామని అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో తెలుపుచున్నాడు. మేము వారి ప్రాణమును కూడ తీసుకున్నాము, వారి ధనమును కూడ తీసుకున్నాము. మీరు ఇది నాది, అది నీది అని తగువులాడు కోకూడదని మేము వాటిని తీసుకున్నామని, మీరు తగువులాడు కోకూడదని దాని భావం. ఇచట నీది, నాది అనే ప్రశ్నయే తలెత్తకూడదు. నీవు నీ గమ్యస్థానంను చేరుకొనుటకు ప్రయత్నమును కొనసాగించుము. అతనిని ఎందుకు అధ్యక్షున్ని చేశారనే ప్రశ్నలను వదిలి వేయుము. ( ఇచట ఎన్నికల ఆంశం, అధికారుల ఆంశంలు వచ్చినవి, మరికొందరు మీరు అతనిని నమాజ్ చేయించుటకు ఎందుకు నియమించారు, మేము వారి వెనుక నమాజ్ సలుపము అని తగువులాడెదరు.) మరికొందరు అతనిని ఎందుకు అధ్యక్షలుగా నియమించారు. ఇతనిని ఎందుకు నియమించలేదని, లేదా ఎప్పటి వరకైతే మీరు ఫలాన వ్యక్తిని ఇమాముస్సలాత్‌గా నియమించరో అప్పటి వరకు మేము అతని వెనుక నమాజ్ సలుపము అని అంటూ ఉంటారు.

( సేకరణ: ఖత్బాతే మహమూద్ సంపుటి 16, పుట 270-271)

ఈ విషయాలన్నియు కేవలం ఆలకించడం కొసం కాదు. మరికొందరు బహుశా ఇలాంటి వారందరు హ(జత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) కాలంలో ఉండేవారని భావించుకొందును. కాని నేడు కూడ ఇలాంటి పిర్యాదులు అందుచున్నాయి. వారి కాలంలో హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరవర్గం ఒకటి ఉండేది. అట్టి జగడపు స్వభావం గలవారిని సంస్కరించేవారు. కాని మనము ప్రవక్తృత్వ కాలము నుండి దూరము పోవుచున్నాము. ఇక ముందు కూడ దూరము వెళ్లెదము. కావున ఈ కాలంలోనే మనము ఇటువైపు దృష్టిని సారించవలయును. మనము చాలా జాగ్రతలను తీసుకొనవలయునని గతంలో కూడ నేను సూచించినాను. మనము ఏవిధముగా దైవ దాసుని హక్కును చెల్లించగలమో, మనము ఏవిధముగా మన అహంకారము, మొండితనమును వీడగలమో, మరియు మనము ఏవిధముగా అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నములను కొనసాగించగలమో అవగాహన కల్పించు ప్రణాళికలను రూపొందించుకోవలసిన అవసరం గతంలో కన్న నేడే అధికంగా గలదు. ఎన్నికల సమయంలో కూడ ఇలాంటి సమస్యలు తెలెత్తును. కొన్ని సందర్భాలలో అధిక ఓట్లు పొందిన వ్యక్తికి బదులు ఇతరులను నియమించినచో ఇలాంటి సమస్యలు అధికమై లేఖలు వ్రాస్తూ ఉంటారు. ఈ సం॥ కూడ ఎన్నికల సంవత్సరము. జమాఅత్ పరంగా ఈ సం॥ ఎన్నికలు జరుగును. కావున ఈ విధమైన స్వభావం గలవారు తమ ఆలోచనలను సంస్కరించుకోవలసిన అవసరమున్నది. దు:ఆ చేసిన తరువాత సంబంధ భాంధవ్యాలను, బంధు ప్రీతిని వీడి తమ ఓటు హక్కును సరియైన విధానంలో ఉపయోగించు కొనవలయును, ఓటు ద్వారా తమ అభిప్రాయంను తెలుపవలెయును. అనంతరం వెలువడిన తీర్పును ఆమోదించవలెయును. తమ వ్యక్తిగత విషయములను పూర్తిగా వీడి ఓటు వేయవలెను. ఉపశాఖలలో కూడ ఇలాంటి సమస్యలు తలెత్తుచున్నవి. రెండు మూడు రోజుల క్రితం ఒక దేశంలో మహిళ మండలికి సంబంధించిన ఎన్నికలు జరిగినవి. ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించినారు, ఫలానా వ్యక్తిని ఎందుకు నియమించలేదని, ఆమె ఇటువంటది, అటు వంటిదని నాకు ఒక లేఖ వచ్చినది. కావున ఇటువంటి మూర్ఖత్వపు ఆలోచనల నుండి దూరముండవలెను. ఎవరిని నియమించిన, ఎంత కాలము కొరకు నియమించినా అప్పటి వరకు వారికి పూర్తిగా సహాకారమందించవలెను.

హ(జత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరొక విషయమును ఇట్లు ప్రస్తావించిరి. ఆ విషయం ఏమనగా విశ్వాసులు దృఢ సంకల్పముతో ప్రయత్నించి, దానిని చివరి వరకు చేర్చవలెను. పూర్తిగా ఇతరులపై ఆధారపడే బదులు అధికారులైనను, పదవిదారులైనను కేవలము తమ సిబ్బందిపై ఆధారపడకూండ స్వయముగా పర్యవేక్షించవలెను. Involve అగుటకు ప్రయత్నించవలెను. అప్పుడే సరియైన రీతిలో పని పూర్తి అగును.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వినిపించిన మరో కథనమును హ(జత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించిరి. ఒక ధనవంతునికి ఒక ధర్మసత్రం ఉండేది. ప్రతి రోజు ఆ సత్రం నుండి అనేక సంఖ్యలో అన్నార్తులు భోజనం చేసేవారు. కాని నియమావళిని సరిగా పాటించనందున అచట అస్థవ్యస్థత అధికంగా ఉండేది. అతను ధనవంతుడైనను అతనిలో పర్యవేక్షణ ధక్షత లేకుండెను. పర్యవేక్షణ వైపు శ్రద్ధకూడ లేకుండెను. సేవకులందరు కృతఘ్నులు, కుటిల స్వభావం గలవారు. సరుకులు తెచ్చు వారిలో కొందరు అధిక ధరలకు తక్కువ సరుకులు తెచ్చేవారు. మరికొందరు వంటవారు వాటిలో నుండి కొంత సరుకును తమ గృహాలకు తీసుకవెళ్ళేవారు. వంటలు వడ్డించేవారిలో కొందరు తామే స్వయంగా భుజించేవారు , మరియు తమ బంధు మిత్రులకు కూడ వడ్డించేవారు. మరికొంత భోజనంను వారు అటు ఇటు చేసి వృధా చేసేవారు. అదే విధముగా గోధాముకు చెందినవారు గోధాముల ద్వారాలను రాత్రి వేళలో కూడ తెరచి ఉంచేవారు. అందుకే రాత్రి వేళలో కుక్కలు, నక్కలు వచ్చి గోధాములోని సరుకులు తినేవి, వృదా చేసేవి. ఫలితంగా ఆ ధనవంతుడు చాలా అప్పుల పాలైనాడు. 20 సంవత్సరముల

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 4. Thursday, 28 NOV 2019 Issue No. 48**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

అస్తవ్యస్థత తరువాత మీరు అప్పుల భారిన పడినారని వారికి తెలుపడం జరిగినది. ఆ ధనవంతునిలో దాతృత్వము ఉన్నందున అతడు ఆ ధర్మ సత్రంను మూసివేయుటకు వెనుకంజ వేసెను. కాని అప్పులను చెల్లించవలెననే తపన కూడ వారిలో ఉండెను. అందుకొరకు అతను తన మిత్రులందరిని సమావేశపర్చి నేను ఈ విధముగా అప్పుల భారిన పడినాను . నా ధోషాన్ని ఏ ఒక్కరు కూడ చూపలేదు, నాకు సలహాలు ఇవ్వలేదని విచారం వ్యక్తపర్చెను. అందుకు అతని మిత్రులు గోధాముకు తలుపులు లేనందున రాత్రింభవళ్ళు కుక్కలు, నక్కలు వచ్చి సరుకులను వృధా చేసేవి, కావున వెంటనే తలుపులు భిగించినచో సరకులను కాపాడు కోవచ్చునని సలహానిచ్చిరి. అప్పుడు ఆ ధనికుడు తలుపులు భిగించమని ఆదేశించగా తలుపులు భిగించడమైనది. కథలలో ఇది ఒక కథ, కావున కథలలో కుక్కలు, నక్కలు ఇతర జంతువులన్నియు మాట్లాడుతుంటాయి. హ్జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తన ప్రస్థావనను కొనసాగించుతు మరల ఇలా తెల్పిరి: రాత్రి వేళలో కుక్కలు. నక్కలు తమ అలవాటు ప్రకారం గోధాముకు చేరుకొనగా, గోధాముకు తలుపులు భిగించి ఉండడంను చూసి గోల చేయడం ప్రారంభించాయి. వారి గోలకు ఒక వృద్ద నక్క లేదా కుక్క అచటికి చేరుకొని మీరెందుకు గోల చేయుచున్నరని అడుగగా, మిగిలిన జంతువులన్నియు గోధామునకు తలుపులు భిగించినారు, మన ప్రాంత కుక్కలు, నక్కలన్నియు ఈ గోధాము నుండే తమ తమ ఆకలిని తీర్చుకొనేవి, ఇప్పుడు మేము ఎక్కడి నుండి మా ఆకలిని తీర్చుకొనవలెనని తమ గోడును వెల్లబుచ్చెను. అందుకు ఆ వృద్ధ జంతువు మీరు అనవసరంగా భయపడుచు, గోల చేయుచు సమయాన్ని వృదా చేయుచున్నారు. 20 సంవత్సరముల నుండి తన ధనాన్ని కొల్లగొట్టుచున్న నిమ్మకు నీరెత్తనట్లుగా కూర్చోనియున్న ఆ వ్యక్తి గోధాముకు తలుపులు భిగించగానే వాటిని మూసివేయుచున్నారా? లేదా అని చూసుకొగలడా, కావున మీరు అధైర్య పడకుము అని వారికి నచ్చజెప్పెను.

ఇది కథయే అయినను ఇందులో "ఒకవేళ ఇలా చేసినచో" లేదా ఇలా "చేసినచో" ల మధ్యగల వ్యత్యాసమును మనకు తెలుపుచున్నది. కుక్కలు, నక్కలు ఒక వేళతాను తలుపులు మూసివేసినచో మనము ఎక్కడి నుండి మన ఆకలిని తీర్చుకొందుమని గోల చేయుచుండగా, ఆ అనుభవం గల వృద్ద జంతువు ఆ వ్యక్తి అనగా ఆ ధనికుడు అలా చేయలేదు, అటు వైపు అతను శ్రద్ద చూపలేడని, మీరు అనవసరంగా కంగారు పడవద్దని వాటిని నచ్చజెప్పడం జరుగుచున్నది. ఈ కథను తెలుపుచు హ్జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యులు ఆశించనిచో ఏమియు జరగదు. కాని వారు ఆశించినచో పెద్ద పెద్ద కష్టతరమైన పనులు కూడ కొన్ని రోజులలో పూర్తి చేయుదురు.

మరల హ్జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) వారి బాల్యంలో వినిన కథలలో ప్రసిద్ది చెందిన కథ అలా ఉద్దిన్ అద్భుత దీపం కథ అని, దానిని ఈ విధముగా తెల్పిరి: అలా ఉద్దిన్ ఒక బీధవ్యక్తి, అతనికి ఒక దీపం దొరికినది. అతను ఆ దీపంను రాసిన ప్రతిసారి ఒక భూతం ప్రత్యక్షమయ్యేది, ( ఈ కథ పిల్లల కొరకు కల్పించబడినది) ఆ భూతంనకు ఏ పని చెప్పిన అది క్షణాలలో ఆ పనిని చేసిపెట్టేది. ఉదాహరణకు ఆ భూతంను ఏదైన భవన నిర్మాణం చేయమని ఆదేశించినచో మనము చూస్తుండగానే అది భవనాన్ని నిర్మించేది. బాల్యంలో మేము అలా ఉద్దిన్ దీపంను నిజమైన అద్భుత శక్తులు గల దీపంగా భావించేవారము. అప్పుడు మాకు ఇంతటి జ్ఞానం లేకుండెను. కాని యవ్వనంలోకి అడుగుపెట్టగానే అది కేవలం కల్పితమైనదని, అది ఒక ఊహా భరితమైనదని భావించితిమి. దానిని కేవలం ఒక కథగానే చెప్పుకొంటిమి.

కాని వృధ్ధాప్యంలోకి వచ్చినప్పుడు ఆ దీపం నిజంగా ఉన్నట్లు అనిపించుతుంది, ( వృధ్ధాప్యంలోకి రాగానే ఆ దీపం నిజంగా ఉండే ఉంటుందని హ్జ్రత్ ముస్లెహ్ మౌవూద్( ర.అ) తెలుపడం వలన ఇక్కడ కూర్చున్న వారు ఆశ్చర్యపోతున్నట్లు ఉన్నారు) అలా ఉద్దిన్ దీపం తప్పక ఉన్నది. కాని అది నూనెతో వెలుగు దీపం కాదు, అది కేవలం ధృడ సంకల్పముతో వెలుగు దీపం. వాస్తవానికి ధృడ సంకల్పం, పట్టుదల అనేవి దేవుని సుగుణాలలోనివి, కావున అల్లాహ్ తాలా ఏవరికైతే ఆ సుగుణాలను దీపంగా ప్రసాధించునో, వారు ఆ దీపంను కుదిపెదరు. ఎలాగైతే అల్లాహ్ తాలా "కున్" అనగానే అది తన పనిని తాను చేసుకుంటు పోతుందో, అలాగే అతనిని అనుసరించుచు, అతను నిర్దేశించిన సూత్రాలను పాటించుచు, అతని ఆజ్ఞాలను శిరసావహించుచు, ( ఇవన్నియు నిబంధనలు) అతనిని వేడుకొనుచు, అతని సహాయంను ఆర్జించుచు, ఏ మానవుడైన "కున్" అని అదేశించినచో అది ఖచ్చితంగా నెరవేరును.

మొత్తమునకు బాల్యంలో అలా ఉద్దిన్ దీవం కథకు అభిమానులమైనాము, యుక్త వయస్సులో మా అలోచనలు తారుమారైనావి, కాని వృద్దాప్యంలో చాలా అనుభవం తరువాత అలా ఉద్దిన్ దీపం కథ నిజమైనదని విశ్వసించినాము. కాని దీనిని కేవలం ఒక ఉదాహరణ రూపంలో పేర్కొనడమైనది. అంతేగాని ఇక్కడ దీపం అనగా రాగితో తయారు చేసిన దీపం కాదు. అది ఇచట ధృడ సంకల్పము మరియు పట్టుదలతో కూడిన దీపం. దానిని కుదిపినప్పుడు ఎంత పెద్ద పని అయిన కూడ క్షణాలలో జరుగుతుంది.

( సేకరణ: అల్ ఫజల్ , జనవరి 24, 1926 పుట 2-3, సంపుటి 51/16 సంచిక 20)

కావున మనలోని ప్రతి ఒక్కరు కేవలం ఆశించినచో వరకే ఉండకుండా ఆశించుట వరకు చేరవలెను. ఆశించడంతో పాటు తమ శక్తి సామార్థ్యములన్నింటిని గొట్టుకొని ఆ పనిని చేయవలెను, మరియు అల్లాహ్ తఆలాతో సహాయము ఆర్జించవలెను. కొందరు ఆశించే వారుందురు కాని కొన్ని సందర్భాలలో వారు ఆశించినా కూడ వారి పనులు పూర్తి కాజాలవు. అందుకు గల కారణం వారు మనస్ఫూర్తిగా కోరుకోకపోవడమే. అదియే గాక పైన పేర్కొనిన శక్తి సామార్థ్యములన్నియు వారిలో ఉండవు. ధృడ సంకల్పం ఉండదు. ధైర్యం ఉండదు. శ్రమించలేరు. కేవలం మనసులోనే ఆశించుచు ఉంటారు.

ప్రత్యేకముగా నేను చూచిన దేమనగా నా వద్దకు చాలా మంది వచ్చి మేము నమాజులను క్రమం తప్పకుండా చదవాలని కోరినా చదవలేక పోవుచున్నాము, మా కొరకు దుఆ చేయగలరని అందురు. ఇతర పనులు కోరగానే చేయుదురు. కాని నమాజ్‌ను హృదయ పూర్వకముగా ఆశించరు. పూర్తి సామర్థ్యములను వినియోగించరు. అల్లాహ్ తఆలాతో సహాయము కోరరు. అందుకే నమాజులు అలవాటు పడవు. ఇటువంటివారు ఆశించుట కూడ ఆశించకపోవడంతో సమానమే. మానవుడు కోరినా చేయలేకపోవడం అసంభవం. వాస్తవానికి నమాజ్ వారి కొరకు ఒక అదనపు విషయము. ప్రపంచ పనికి మొదటి ప్రాధాన్యతను ఇత్తురు. ఇదొక తప్పుడు పద్ధతి. అందుకే దీనిని ఆచరించరు. మానవుడు కోరినా, గట్టి నిర్ణయము తీసుకున్నా, ధృధ సంకల్పము చేసినా ఆ పని కాకపోవడం అసాధ్యము. ఇవి అలసత్వములు, నిర్లక్ష్యములు. అనవసరముగా దానికి ఆశ అను పేరు ఇచ్చెదరు.

(రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz